# సైనికులపై మోదీ ప్రశంసల జల్లులు

## జవాన్లతో మోదీ దీపావళి వేడుకలు



న్యూఢిల్లీ,నవంబర్13 : ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించి నప్పటి నుంచి ప్రతి సంవత్సరం దీపావళి పండుగను సైనికులతో జరుపుకుంటున్నారు. 2014లో దీపావళి సందర్భంగా సియాచిన్ గ్లేసియర్‌లో సైనికులతో కలిసి నరేంద్ర మోడీ దీపావళిని జరుపుకున్నారు. తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ 2015లో పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో సైనికులతో కలిసి జరుపుకున్నారు. ఈ సారి కూడా దీపావళి సంబరాలను మోదీ జవాన్లతో జరుపుకున్నారు. హిమాచల్‌ప్రదేశ్ లోని లెప్చా సెక్టార్‌లో జవాన్లతో దీపావళి సంబరాలు చేసుకున్నారు. ఎంతో కఠిన పరిస్థితుల్లో జవాన్లు తమ విధులను నిర్వహిస్తున్నారని మోదీ ప్రశంసించారు. దేశం కోసం పోరాడుతున్న జవాన్ల కోసం దీపావళి వేళ ప్రతి ఇంట్లో ఓ దీపం వెలిగించాలని పిలుపునిచ్చారు మోదీ. గత 9 ఏళ్ల నుంచి జవాన్లతో దీపావళి వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా దీపావళి


## పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చుతూ వేడుకలు



హైదరాబాద్,నవంబర్13 : వెలుగుల పండుగ దీపావళిని తెలుగు రాష్ట్రాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. హైదరాబాద్‌లో ఆనందోత్సాహాల నడుమ దీపావళి వేడుకలు జరుపుకు న్నారు. నగరవ్యాప్తంగా పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చుతూ వేడుకలు చేసుకున్నారు. వరంగల్‌లోనూ పండుగ జోష్ కనిపించింది. టపాసుల ధరలు ఎక్కువగా ఉన్నా ప్రజలు పెద్ద ఎత్తున కొనుగోలు చేసి సంబరాలు చేసుకున్నారు. వరంగల్ నగరమంతటా వెలుగులు నిండాయి.కరీంనగర్‌లో బీజేపీ నేత బండి సంజయ్ తమ కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి పండుగ జరుపుకున్నారు. కరీంనగర్‌లోని కారా?న గడ్డ హిందూ శ్మశానవాటికలో తమ పూర్వీకుల సమాధుల వద్ద పూజలు చేసి బాణాసంచా కాల్చారు.దీపావళి సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ఊరూవాడ సందడి నెలకొంది. విజయవాడలో దీపావళి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. మహిళలు దీపాలు వెలిగించడంతో పాటు ఆనందోత్సాహాలతో బాణాసంచా కాల్చారు. ఏలూరు, కాకినాడలో పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. రాజమండ్రిలో బాణాసంచా విక్రయాలు పెద్ద ఎత్తున జరిగాయి.తిరుపతిలో నరకాసుర వధ కార్యక్రమాన్ని ప్రజలు ఆసక్తిగా తిలకించారు.

# రాష్ట్రంలో 32618205 మంది ఓటర్లు

## తెలంగాణలో తుది ఓటరు జాబితా విడుదల



హైదరాబాద్,నవంబర్13 : తెలంగాణలో తుది ఓటరు జాబితా విడుదల చేశారు. రాష్ట్రంలో మొత్తం 3 కోట్ల 26 లక్షల 18 వేల 205 మంది ఓటర్లు ఉన్నారు. 1 కోటి 62 లక్షల 98 వేల 418 మంది పురుష ఓటర్లు ఉన్నారు.. ఇక మహిళా ఓటర్ల విషయానికి వస్తే 1 కోటి 63 లక్షల 1 వెయ్యి 705 మంది ఉన్నారు. థర్డ్ జెండర్ ఓటర్లు 2 వేల 676 మంది ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు తుది ఓటర్ జాబితాను విడుదల చేశారు. ఓటర్లు నెల 30న జరిగే ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. ఇక జిల్లాల వారీగా చూస్తే.. 26 జిల్లాల్లో మహిళలే ఎక్కువ సంఖ్యలో ఉండటం విశేషం. ఏడు జిల్లాలు మేడ్చల్-మల్కాజిగిరి, హైదరాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, నాగర్‌కర్నూల్, వనపర్తిలలో మాత్రమే పురుష ఓటర్లది పైచేయి. మిగిలిన 26 జిల్లాల్లో మహిళా ఓటర్లు ఎక్కువ సంఖ్యగా ఉండటం విశేషం. రాష్ట్రంలోని మ్నొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాలకుగాను 75 స్థానాల్లో పురుషుల కన్నా మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. 44 నియోజకవర్గాల్లో మాత్రమే పురుష ఓటర్లు అధికంగా ఉన్నారు. ఇక ఈసారి ఎన్నికల్లో అన్ని పార్టీల అభ్యర్థుల గెలుపోటములను నిర్ణయించటంలో మహిళా ఓటర్లు కీ రోల్ ప్లే చేయనున్నారు. ఎందుకంటే రాష్ట్రంలో పురష ఓటర్ల కంటే మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారు.

# పార్టీలో చేరమంటే రూ.25కోట్లు అడిగారు

## మందకృష్ణపై పాల్ సంచలన వ్యాఖ్యలు

## ఈ దేశాన్ని రక్షించేది కేఏ పాల్ మాత్రమే



హైదరాబాద్,నవంబర్13 : నా పార్టీలో మందకృష్ణను చెరమంటే 25కోట్లు అడిగారని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ దేశాన్ని రక్షించాలంటే కేఏ పాల్ మాత్రమే ఉన్నారు. ప్రపంచంలోనే అత్యంత అనివితి జరుగుతున్న దేశం ఇండియాగా మారిందన్నారు. మాకు సింబల్ ఇవ్వనందుకు రేపు తెలంగాణ హై కోర్టుకు వెళ్తున్నట్లు ప్రకటిం చారు. దేశంలో ప్రజాస్వామ్యం కూని అయిందని మండిపడ్డారు. కుటుంబ పాలన వద్దని అన్నారు. పెరేడ్ గ్రౌండ్లో సభ పెట్టడానికి మందకృష్ణ మాదిగకు 72కోట్లు ముట్టాయని అన్నారు. నరేంద్ర మోడీ బీసీ కాదు.. మోడీ నా శిష్యుడు అని సంచలన వ్యాఖ్యలు చేశారు. నరేంద్ర మోడీ సర్టిఫికెట్లు అన్ని డుబ్లికెట్ అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. నరేంద్ర మోడీకి కేఏ పాల్ భయపడడు అన్నారు. అధాని అప్పులను మోడీ కట్టకుండా మాఫీ చేశారని మండిపడ్డారు.చెన్నూరు, జుక్కల్, వేములవాడ, ఉప్పల్, యకత్పురతో పాటు 13 సెగ్మెట్లలో నా అభ్యర్థులు ఉన్నారని తెలిపారు. మందకృష్ణ మాదిగ మోడీకి అమ్ముడు పోయాడని కీలక వ్యాఖ్యలు చేశారు. నా పార్టీలో మందకృష్ణను చెరమంటే 25కోట్లు అడిగారని సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీని ఘోరమైన తిట్లు తిట్టి మందకృష్ణ మాదిగ.. ఇప్పుడు మోడీ దేవుడు అని అంటున్నారని మండిపడ్డారు. మందకృష్ణ మాదిగకు ఒక ఎంపీ ఇస్తారని మందకృష్ణ మాదిగ అమ్ముడు పోయారని తెలిపారు. మూడు పార్టీలకు ఓట్లు వేయకండి..30న ఓట్లు వేయకుండా ఇంట్లో కూర్చోవాలని సూచించారు. మాదిగలకు మోడీ ఇన్ని రోజులకు చేయని న్యాయం ఇప్పుడు చేస్తారా? అని ప్రశ్నించారు.

# మీ అరాచకాలు చక్రవడ్డీతో సహా తిరిగిచెల్లిస్తాం

## తుమ్మల సంచలన వ్యాఖ్యలు

ఖమ్మం,నవంబర్13 : బీఆర్ఎస్ అరాచకాలు చక్ర వడ్డీ తో సహా తిరిగి చెల్లిస్తామని కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఖమ్మం నియోజకవర్గం సమన్వయ సమావేశంలో తుమ్మల మాట్లాడుతూ.. నా రాజకీయ జీవితంలో ఇంత రసవత్తర పోటీ ఇంత కసి పట్టుదల ఉన్న ఎన్నికలు చూడలేదన్నారు. రాష్ట్రం అంతా ఓ పక్క ఖమ్మం జిల్లా ఓ పక్క అని తెలిపారు. పొరుగు రాష్ట్రం భీమవరం లో ఖమ్మం ఎన్నికలపై పందాలు కాస్తున్నారని అన్నారు. పందాలు మంచి సంస్కృతి కాదన్నారు. ఖమ్మం పాలేరు పై వందల కోట్లు కుమ్మరించి నాయకులను అధికార పార్టీ కొనుగోళ్లు చేస్తోందని మండిపడ్డారు. తనని, పొంగులేటి నీ ఓడించాలని అధికార యంత్రాంగం అంతా వాడుతున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. రెండు వందల కోట్లకు పైగా భీమవరం లో పందాలు కడుతున్నారంటే మీ పాలన పనై పోయిందన్నారు. మీ అరాచకాలు చక్ర వడ్డీ తో సహా తిరిగి చెల్లిస్తామన్నారు. మణులు మాణిక్యాలు అడగలే ఖమ్మం జిల్లా ఆత్మ గౌరవం ముఖ్యమన్నారు.ఖమ్మం పౌరుషాల గడ్డం నలభై ఏళ్ల రాజకీయ జీవితం మీ పరువు ప్రతిష్ట కోసం పనిచేసామన్నారు. మత విద్వేషాలు లేకుండా భారత్ జోడో యాత్రతో దేశం ఐక్యం చేసిన రాహుల్ గాంధీ నాయకత్వం కు మద్దతుగా నిలవాలన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయి

## బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్టే..!

## సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



హైదరాబాద్,నవంబర్13: రాష్ట్రంలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయి అన్నారు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ.. రాష్ట్రంలో నిజంగా సీరియస్ గా పోటీలో ఉంటున్నారు అనేది రెండ్రోజుల్లో తేలబోతోదన్న ఆయన.. మాకు పొత్తులో భాగంగా కాంగ్రెస్, సీపీఎం, జనసమితి, వైఎస్ఆర్‌టీపీ మద్దతు ప్రకటించాయి అని తెలిపారు. రాష్ట్రంలో అనేక సమస్యలతో సతమతమవు తున్నారు.. నియామకాల విషయంలో నిరుద్యోగులను మోసం చేసింది బీఆర్ఎస్ పార్టీ.. దళిత బంధు పేరుతో అనేక ఇబ్బందులు పెట్టారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టింది నిజమే అయినప్పటికీ.. అనేక చోట్ల డ్యామేజ్ జరిగింది.. పిల్లర్లు డ్యామేజ్ అయ్యింది మొదటిసారి గతంలో కట్టిన ప్రాజెక్ట్ ల్లో అక్కడక్కడ ఇబ్బందులు ఉన్నప్పటికీ పిల్లర్లు దెబ్బ తినడం ఏంటీ అసలు ఇసుకపై కట్టడం ఏమిటీ అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ వారి ఫామ్ హౌస్ లు కళకళలాడుతున్నాయి 15 ఎకరాల ఫామ్ హౌస్ ఉంటే ఎలా 2 వందల ఎకరాలకు వెళ్లింది కొండపోచమ్మ ప్రాజెక్ట్ డైరెక్ట్ గా ఫామ్ హౌస్ లోకి ఎలా వెళ్తున్నాయి.. అని ప్రశ్నించారు నారాయణ.. కొత్తగా ఏ ప్రాజెక్ట్ వచ్చినా కల్వకుంట్ల కుటుంబానికి షేర్ ఉండాల్సిందే.. చిన్న మాల్ పెట్టిన షేర్ ఉండాల్సిందే.. హైదరాబాద్ చుట్టుపక్కల జరిగిన ప్రతి డెవలప్‌మెంట్ లో కల్వకుంట్ల కుటుంబానికి షేర్‌లు లేకుండా లేవు.. తీగల బ్రిడ్జిల్లో కూడా షేర్ లతోనే కట్టారు అంటూ సంచలన ఆరోపణలు చేశారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారు.. అవినీతిని అయినా జనాలు ఒకానొక దశలో ఒప్పుకుం టారెమో.. కానీ, కల్వకుంట్ల కుటుంబానికి అహం పెరిగిపోయింది.. ఈ అహంతోనే ఈసారి అధికారం కోల్పోతున్నారు. ఈ అహనికి పునాదులు ఢిల్లీలో ఉన్నాయి.. బీజేపీ అండ చూసుకుని బీఆర్ఎస్ ఇంతలా అహాన్ని ప్రదర్శిస్తోందని మండిపడ్డారు.బీజేపీ, బీఆర్ఎస్, వైసీపీ ముగ్గురు కలిసి దేశంలో డ్రామాలు చేస్తున్నారని దుయ్యబట్టారు నారాయణ.. జైల్ లో ఉండాల్సిన వారు బయట ఉంటున్నారు.. బయట ఉండాల్సిన వారు జైల్ లో ఉంటున్నారన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి నామినేషన్ వేసే రోజు రాష్ట్ర , కేంద్ర సంస్థలు దాడులు చేశాయని గుర్తుచేశారు. కానీ, ఈ రోజు సబితా ఇంద్రారెడ్డిపై చేసేది నిజమైన ఐటీ దాడులు కాదన్నారు. ఇక, ప్రధాని బీసీ, ఎస్సీ సభలు అంటున్నారు.. గతంలో చాలా సార్లు మందకృష్ణ ప్రధానిని కలిసే ప్రయత్నం చేశారు.. ఎన్నిసార్లు ప్రయత్నించినా కలవని ప్రధాని.. ఇప్పుడు ఎందుకు కలిశారు..? అని నిలదీశారు. ఎందుకు అన్ని డ్రామాలు ఆడారు స్టేజ్ పై.. మంచి నటులు కూడా అంతబాగా నటించరేమో.. అంటూ ఎద్దేవా చేశారు. కానీ, బీజేపీ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఇక్కడ సీట్లు పెరగవు.. బీజేపీ కన్నా నోటా ఓట్లు ఎక్కువ వస్తాయి.. బీజేపీ.. బీసీ, సామాన్యులకు, మైనారిటీ, ఎస్సీలకు వ్యతిరేకులు అని వ్యాఖ్యానించారు. కేంద్రంలో కూడా బీజేపీ పడిపోతుందని వారికి అర్థమైంది.. అందుకే అంత ఫ్రస్టేషన్ లో ఉన్నారన్నారు నారాయణ.. ఎన్నికలు కాబట్టి ఇన్నిసార్లు తెలంగాణకి తిరుగుతున్నారు.. జనగణన ఎందుకు అమలు చేయడం లేదు, మహిళా బిల్లు ఎందుకు అమలుకు నోచుకోవడం లేదు.. సరిగ్గా ఎన్నికల సమయం రాగానే రాముడు గుర్తొస్తాడు.. దేవాలయాలు గుర్తుకు వస్తాయి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కే అద్వానీ సమయంలో బీజేపీని బాగా ఊపుమీదకు తీసుకొచ్చారుకానీ, అద్వానీని పక్కన పడేశారు ప్రధాని మోడీ.. సొంత పార్టీలో ఉండి అద్వానీకి కూడా ముఖ్యమైన పదవులు దక్కనియ్యలేదు.. పార్టీ లోపల, బయట అన్నింటా అణిచివేతకు తెగపడుతున్నరు.. అన్ని సంస్థల్లో ప్రజాస్వామ్యం లేకుండా చేస్తోంది బీజేపీ అని దుయ్యబట్టారు.. ఇక, బీఆర్ఎస్‌కి ఓటు వేస్తే బీజేపీకి వేసినట్టేనని విమర్శించారు.. ఆర్థిక వ్యవస్థ నీ కల్వకుంట్ల కుటుంబానికి అనుకూలంగా మలుచుకున్నాయి.. 17 మంది మంత్రివర్గం లో తెలంగాణ కోసం ఉద్యమించిన వారు ఎంతమందిఅని ప్రశ్నించారు.

# ఉత్తరాఖండ్‌లో కుప్పకూలిన సొరంగం

- ఉత్తరాఖండ్‌లో కుప్పకూలిన సొరంగం
- చిక్కుకున్న 40మంది కార్మికులు..
- వేగంగా సాగుతున్న సహాయక చర్యలు

ఉత్తరకాశి,నవంబర్13 : ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశి జిల్లాలో సొరంగం కూలిన ఘటనలో సహాయ చర్యలు ముమ్మరం సాగుతున్నాయి. దాదాపు 40 మంది వరకు పనివాళ్లు ఇందులో చిక్కుకున్నారని తెలుస్తోంది. సొరంగంలో చిక్కుకున్న పనివాళ్లు అందరూ సురక్షితంగా ఉన్నారని, వాళ్లతో మాట్లాడేందుకు వ్యవస్థ ఏర్పాటు చేసినట్టు అధికారులు వెల్లడించారు. సొరంగం కూలిన ప్రదేశం ఇరుగ్గా లేదని, అక్కడ వర్కర్స్ అటు ఇటు తిరిగేందుకు 400 మీటర్ల వరకు స్థలం ఉన్నట్టు అధికారులు గుర్తించారు. యమునోత్రి జాతీయ రహదారిపై కొత్తగా నిర్మిస్తున్న ఈ సొరంగం నిన్న ఉదయం కూలింది. సొరంగంలో చిక్కుకున్న వారిలో ఒక్కరూ మాత్రమే ఉత్తరాఖండ్‌కు చెందిన వారు. మిగిలిన వారందరూ హిమాచల్, బిహార్, అస్సాం, ఒడిశా, బెంగాల్‌కు చెందిన పనివాళ్లని గుర్తించారు. మరో వైపు టన్నెల్‌లో చిక్కుకున్న వారికి ఆక్సిజన్, మంచి నీరు సరఫరా చేసేందుకు ఒక పైప్‌లైన్ ఏర్పాటు చేశారు. మరో పైప్‌లైన్ ద్వారా వారికి ఆహార పదార్థాలు కూడా అంది స్తున్నారు అధికారులు. అటు కూలిన శిధిలాలు తొలగించేందుకు భారీ యంత్రాలను తెప్పించారు. ఈ ఘటన తెలియగానే ఉత్తరాఖండ్ అధికార యంత్రాంగం మొత్తం కదిలించి. పోలీసులు, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సహాయ చర్యలు చేపట్టాయి. పరిస్థితిని ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. సొరంగంలో చిక్కుకున్న వాళ్లంతా సురక్షితంగా బయటపడతారని సీఎం ధామి ఆశాభావం వ్యక్తం చేశారు. టన్నెల్ ప్రారంభం నుంచి 200మీటర్ల వరకు సిమెంట్ చేసి చక్కగా ఉందని, కాని, ఆ తర్వాత పనులు సాగుతుండటంతో తవ్వకాలు జరిపే సమయంలో మట్టి పెళ్లలు విరిగిపడుతున్నాయని అధికారులు తెలిపారు. దీని వల్ల సహాయ చర్యలకు ఆటంకం ఏర్పడుతోందని అన్నారు. ఏది ఏమైనా అందరికీ సురక్షితంగా బయటకు తెచ్చేందుకు అన్ని చర్యలు చేపడుతున్నారని రాష్ట్ర అధికారులు తెలిపారు.టన్నెల్ ప్రవేశ ద్వారం నుంచి దాదాపు రెండున్నర కిలోమీటర్ల దూరంలో ప్రస్తుతం వర్కర్స్ ఉన్నట్టు తెలుస్తోంది.

# మీరు వేలం పాటకు సిద్ధంగా ఉండండి

- కాంగ్రెస్ నేతలకు అక్బరుద్దీన్ హెచ్చరిక



హైదరాబాద్,నవంబర్13 : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో నేతల మధ్య మాటల పటాకులు పేలుతున్నాయి. ఈ క్రమంలో వేలం పాటకు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ నేతలకు ఎంఐఎం పార్టీ ఎమ్మెల్యే అక్బ రుద్దీన్ హెచ్చరించారు. ఇక నుంచి పరిణామాలు తీవ్రంగా ఉంటా యన్నారు. నేను ప్రసంగిస్తే దేశమంతా వణికిపోయిందని అన్నారు. సాయంత్రం నుంచి మిమ్మల్ని వేలం పాడుతా అంటూ సంచలన వ్యాఖ్య లు చేశారు. ఇక మీరు వేలం పాటకు సిద్ధంగా ఉండండాలని కీలక వ్యాఖ్యలు చేశారు. మరోవైపు ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. రేవంత్ మాట్లాడుతూ.. అసదుద్దీన్ ఓవైసీ తన షేర్వానీ లోపల పైజామా ఉందనుకున్నానని కానీ.. లోపల ఖాకీ నిక్కర్ ఉందని అర్థమైంది అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అంతేకాకుండా.. ముస్లిం హక్కుల కోసం కొట్లాడాలని అసదుద్దీన్ తండ్రి ఆయన్ని బారిష్టర్ చదివించారు. కానీ.. అసదుద్దీన్ ముస్లింలను ఇబ్బంది పెడుతున్న బీజేపీకి మద్దతుగా ఉంటున్నారన్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇక రాజాసింగ్‌పై మజ్లిస్ పార్టీ ఎందుకు పోటీ చేయడం లేదు? అంటూ రేవంత్ ప్రశ్నించారు. కాగా.. కేసీఆర్, మోడీ లాంటి దొంగలను కాపాడ డానికి ఓవైసీ అబద్ధాలు చెప్తున్నారని రేవంత్ ఆరోపించారు. కాగా.. ఈ క్రమంలోనే.. అసద్దుద్దీన్‌కు రేవంత్ సవాల్ విసిరారు.. కర్ణాటక ఎన్నికల సమయంలో మోడీ, అమిత్ షాకు సన్నిహితుడైన ఓ కీలక వ్యక్తికి తన ఇంట్లో ఓవైసీ పార్టీ ఇచ్చారని సంచలన ఆరోపించారు. ఆ కీలక వ్యక్తికి పార్టీ ఇవ్వలేదని ప్రమాణం చేయడానికి ఓవైసీ సిద్ధమా? అని రేవంత్ ఛాలెంజ్ చేశారు.అంతేకాకుండా..తాను హిందువునని భాగ్యలక్ష్మి గుడికి వెళ్తా.. దర్గాకి రమ్మన్నా వస్తానంటూ చెప్పుకొచ్చారు. అంతేకాదు.. మక్కా మసీ దులో ప్రమాణం చేయడానికి ఓవైసీ సిద్ధమా? అంటూ సవాల్ విసిరా రు. నేను శుక్రవారం రోజు మక్కా మసీదుకు వస్తానని.. ఖురాన్ పట్టుకొ ని ప్రమాణం చేయడానికి ఓవైసీ సిద్ధమా అంటూ రేవంత్ ఛాలెంజ్ విసిరారు.

# 17న తెలంగాణకు రాహుల్ గాంధీ

- పాలకుర్తి, వరంగల్, భువనగిరిలో రాహుల్ సభలు
- ఆరు రోజుల పాటు ప్రచారంలో పాల్గొనున్న పలువురు నేతలు
- ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే కూడా పర్యటించే అవకాశం

హైదరాబాద్,నవంబర్13 : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. ఈ నెల 17వ తేదీన రాష్ట్రానికి రానున్నారు. ఇదే రోజున పాలకుర్తి, వరంగల్, భువనగిరిలో రాహుల్ సభలు ఉండనున్నాయి. నేడోరేపో లోగా ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే పర్యటనలు ఖరారు అయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలో వివిధ తేదీల్లో ఆరు రోజుల పాటు ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నారు. . ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్నందున ఆయా రాష్ట్రాల్లో.. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లతో పాటు జాతీయ స్థాయినేతలు ప్రచారాన్ని హెూరెత్తిస్తున్నారు. తెలంగాణ మినహా మిగిలిన 4 రాష్ట్రాల్లో ప్రచారం.. తుది దశకు చేరుకోనుంది. క తెలంగాణలోనూ ప్రచారం చేయడానికి.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ నెల 17వ తేదీన రాష్ట్రానికి రానున్నారు. ఇదే రోజున పాలకుర్తి, వరంగల్, భువనగిరిలో రాహుల్ సభలు ఉండనున్నాయి. రాష్ట్రంలో వివిధ తేదీల్లో ఆరు రోజుల పాటు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ఎన్నికల ప్రచారం కోసం కాంగ్రెస్ పార్టీ రెండు హెలీకాప్టర్‌లను సిద్ధం చేసుకుంది. ఒకే రోజు రాష్ట్రంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే సమావేశాలు ఉండే అవకాశాలున్నాయి. ఇవాళ రేపట్లో ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే పర్యటనలు ఖరారు అయ్యే అవకాశం ఉంది. ప్రతి నియోజకవర్గంలో వీఐపీ పర్యటనలు ఉండేలా కాంగ్రెస్ కసరత్తు చేస్తుంది. ఈ నెల 17వ తేదీ తర్వాత కాంగ్రెస్ ముఖ్యమంత్రులు పర్యటనలు ఉండే అవకాశాలున్నాయి. తెలంగాణపై ఏఐసీసీ పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. ఇప్పటికే హైదరాబాద్ వచ్చిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్.. రాష్ట్ర రాజకీయాలు, పార్టీ పరిస్థితి, రాష్ట్రంలో జరుగుతున్న ప్రచారం.. నేతల మధ్య అంతరాలు వంటి అంశాలపై ఏఐసీసీ ప్రత్యేక పరిశీలకులతో సమీక్షించారు.రాష్ట్రంలో కేసీఆర్? పాలనపై ప్రజలు విసిగిపోయారని.. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నారని.. నేతలంతా ఐక్యంగా పనిచేస్తే అధికారంలోకి వచ్చే అవకాశం ఉందని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

# వృద్ధులకూ ప్రత్యేక పరిహారం చెల్లించాల్సిందే

- చట్టప్రకారం పరిగణనలోకి ప్రత్యేక కుటుంబంగా వృద్ధులు
- మల్లన్నసాగర్ భూసేకరణ వ్యవహారంపై హైకోర్టు విచారణ

హైదరాబాద్,నవంబర్13 : మల్లన్నసాగర్ భూసేకరణ వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టు విచారణ చేపట్టింది. భూసేకరణ చట్టంలోని సెక్షన్ 38 ప్రకారం పిటిషనర్లకు పరిహారం చెల్లించకుండా.. రాజ్యాంగ హక్కులకు భంగం కలిగించారని పిటిషనర్ల న్యాయవాది న్యాయస్థానానికి తెలిపారు. జీవో 120 ప్రకారం కుటుంబానికి మొత్తం పరిహారం చెల్లించామని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరు వైపులా వాదనలు విన్న ధర్మాసనం పునరావాసంలో వృద్ధులకూ ప్రత్యేక పరిహారం ఇవ్వాల్సిందేనని స్పష్టం చేస్తూ తీర్పు వెలువరించింది. కుటుంబానికి పరిహారం చెల్లించామంటూ.. తమకు ప్యాకేజీ కల్పించకపోవడాన్ని సవాల్ చేస్తూ.. సిద్దిపేట జిల్లా తొగుట మండలం వేములఘాట్, ఏటిగడ్డ కిష్టాపూర్‌కు చెందిన పలువురు వృద్ధులు హైకోర్టులో వేర్వేరుగా రెండు పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ ముమ్మినేని సుధీర్‌కుమార్ విచారణ చేపట్టి ఈ మేరకు తీర్పు వెలువరించారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిమిత్తం వేములఘాట్, ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామాలతోపాటు 2,000 ఎకరాలకుపైగా భూములను 2016-19 మధ్య సేకరించారని .. పిటిషనర్ల తరపు న్యాయవాది న్యాయస్థానానికి తెలిపారు. భూసేకరణ చట్టంలోని సెక్షన్ 38 ప్రకారం పిటిషనర్లకు పరిహారం చెల్లించకుండా.. రాజ్యాంగ హక్కులకు భంగం కలిగించారని పేర్కొన్నారు. కుమారులకు పరిహారం చెల్లించామన్న కారణంగా వృద్ధులైన వితంతువులు, భార్య చనిపోయినవారికి చెల్లించడం లేదని ధర్మాసనానికి వివరించారు. ఇల్లు ఉన్న వృద్ధులకు భూసేకరణలో భాగంగా రిహారం వారిపేరుతోనే చెల్లించారని హైకోర్టుకు.. పిటిషనర్ల తరపు న్యాయవాది తెలిపారు. పునరావాస ప్యాకేజీ కింద మాత్రం వారిని మినహాయించి కుమారుల పేరుతో ఇచ్చినట్లు చెప్పారు. ప్రభుత్వం జీవో 120 కింద రూ.7.5 లక్షలతోపాటు ఇళ్లు మంజూరు చేసిందని ధర్మాసనానికి వివరించారు. కాగా ఎక్కువ మంది 65 ఏళ్లకు పైబడిన వితంతువులు, భార్యను కోల్పోయిన వారు ఉన్నారని.. తమకు ఇళ్లు లేక కుమారులు, బంధువుల ఇండ్లలో నివాసం ఉండాల్సి వస్తోందని అన్నారు. కొందరికి మాత్రమే సొంత ఇళ్లుండగా.. ఉన్నాయని, వాటిని భూసేకరణలో భాగంగా తీసుకున్నారని.. యాజమాన్యం, కుటుంబ సభ్యులతో కలిసి ఉన్నారన్న దానితో సంబంధం లేకుండా చట్టప్రకారం పునరా వాస బాధితులుగా గుర్తించి పరిహారం చెల్లించాల్సి ఉందని న్యాయస్థానానికి తెలియజేశారు.

# చంద్రమోహన్‌కు కన్నీటి వీడ్కోలు

హైదరాబాద్,నవంబర్13 : తెలుగు సినిమా గర్వించదగ్గ నటుడు చంద్రమోహన్? (82) ప్రస్థానం ముగిసింది. చంద్రమోహన్ పార్థివదేహానికి ఆయన తమ్ముడు మల్లంపల్లి దుర్గాప్రసాద్?, పంజాగుట్ట శ్మశాన వాటికలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. సినీ ప్రముఖులు, బంధువులు, సన్నిహితులు, అభిమానులు అశ్రనయనాల మధ్య దిగ్గజ నటుడికి అంతిమ వీడ్కోలు పలికారు. చంద్రమోహన్? (82) కన్నుమూశారు. అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శనివారం తుదిశ్వాస విడిచారు. అనంతరం ఆయన పార్థివ దేహాన్ని ఫిల్మ్?నగర్?లోని నివాసంలో ఉంచారు. చంద్రమోహన్? మృతి పట్ల యావత్? సినీ ఇండస్ట్రీ దిగ్భ్రాంతికి లోనైంది. సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. కృష్ణా జిల్లా పమిడిముక్కలలో జన్మించిన చంద్రమోహన్ అసలు పేరు మల్లంపల్లి చంద్రశేఖర్ రావు. 1966లో 'రంగుల రాట్నం' సినిమాతో తెరంగేట్రం చేసిన ఆయన 6 దశాబ్దాల సుదీర్ఘ కెరీర్?లో 600కిపైగా చిత్రాల్లో నటించి ఎన్నో అద్భుతమైన పాత్రలు పోషించారు.తెలుగుతో పాటు పలు తమిళ సినిమాల్లోనూ నటించారు. కెరీర్ తొలుత హీరో క్యారెక్టర్లు చేసిన ఆయన.. ఆ తర్వాత కమెడియన్?గా క్యారెక్టర్? ఆర్టిస్ట్?గా తన విలక్షణ నటనతో అందరినీ అబ్బురపరిచారు. 'బంగారు పిచుక', 'ఆత్మీయులు', 'తల్లిదండ్రులు', 'బొమ్మబొరుసు', 'సీతామాలక్ష్మి', 'శంకరాభరణం','తాయారమ్మ బంగారయ్య','ఇంటింటి రామాయణం', 'కొరికలే గుర్రాలైతే', 'మంగళ తోరణాలు' 'కొత్తనీరు', 'సంతోషిమాత వ్రతం', 'మూడు ముళ్లు', 'చంటబ్బాయ్', 'శ్రీ షిరిడీ సాయిబాబా మహాత్యం','వివాహ భోజనంబు', 'త్రినేత్రుడు', 'యోగి వేమన', 'ఆదిత్య 369', 'పెద్దరికం', 'గులాబీ', 'రాముడొచ్చాడు','నిన్నే పెళ్లాడతా', 'ప్రేమించుకుందాం రా', 'చంద్రలేఖ', 'అందరూ హీరోలే' లాంటి సినిమాల్లో నటించారు.సీనియర్? నటీనటులతోనే కాకుండా యంగ్? స్టార్స్?తోనూ చంద్రమోహన్? స్క్రీన్? షేర్? చేసుకున్నారు. తన కెరీర్?లో ఆయన రెండు ఫిలింఫేర్, ఆరు నంది అవార్డులు అందుకున్నారు. 'పదహారేళ్ల వయసు', 'సిరి సిరి మువ్వ' సినిమాల్లో ఆయన నటనకుగాను ఉత్తమ నటుడిగా ఫిలింఫేర్ అవార్డులు దక్కాయి. 2005లో 'అతనొక్కడే' సినిమాకు ఉత్తమ సహాయ నటుడిగా నంది అవార్డు అందుకున్నారు. 1987లో 'చందమామ రావే' సినిమాకు ఉత్తమ కమెడీయన్‌గా నంది అవార్డు అందుకున్నారు.

## ఎస్సీ వర్గీకరణ ఆలస్యంలో మొదటి ముద్దాయి కాంగ్రెస్

(మొదటిపేజీ తరువాయి)

గతంలో సుప్రీంకోర్టులో రెండు ధర్మాసనాలు పరస్పర విరుద్ధ తీర్పులు ఇచ్చాయని పేర్కొన్నారు. దీనిపై స్పష్టత కోసం ఏడుగురు న్యాయమూర్తులతో అక్టోబర్ 10న మరో ధర్మాసనాన్ని ఏర్పాటు చేశారని కిషన్ రెడ్డి తెలిపారు. అనేక రాజకీయ పార్టీల మద్ధతు ఉన్నా అనేక సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ ఎస్సీ వర్గీకరణకు అనుకూలమని చెప్పింది. తెలుగు రాష్ట్రాలను పాలించిన టీడీపీ దీన్ని నాలుగు సంవత్సరాలు అమలు చేసింది. దీనిపై కంటితుడుపు చర్యనే తప్ప ఎవరూ కూడా చిత్తశుద్ధితో సమస్య పరిష్కారం కోసం ప్రయత్నాలు చేయలేదని అన్నారు. బీజేపీలో ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు అధికంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఎక్కువ ఎవరు ఉన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పభుత్వం చరిత్ర ఏంటని ప్రశ్నించారు. స్వాతంత్ర్యం ఏర్పాటు తర్వాత మొట్టమొదటి సారి ఒక గిరిజన మహిళను రాష్ట్రపతి చేసిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదని తెలిపారు. కాంగ్రెస్ నుంచి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం లేదన్నారు. అటల్ బిహారి వాజ్?పేయీ ప్రధానిగా ఉన్నప్పుడు మొదటిసారిగా ప్రధానిని చేసే అవకాశం వచ్చినప్పుడు ముస్లిం సామాజిక వర్గానికి చెందిన అబ్దుల్‌కలాంను రాష్ట్రపతిని చేశామని చెప్పారు. బీజేపీ ఏది చెప్తే అదే చేస్తుందని.. కాంగ్రెస్ లాగా ఒకటి చెప్పి.. మరొకటి చేసే పార్టీ కాదని ఎద్దేవా చేశారు. చారిత్రాత్మక కట్టడాలు, సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడంలో ప్రధాని నరేంద్ర మోదీ తనకు తానే సాటి అని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై శాశ్వత పరిష్కారం కోసం బేజేపీ ప్రయత్నిస్తుందని కిషన్‌రెడ్డి అన్నారు. బీజేపీ పార్టీ ఏదైతే చెప్తుందో అదే చేస్తుందని.. దళిత ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి మాట తప్పిన కేసీఆర్? ప్రభుత్వం లాంటిది కాదని తెలిపారు.

## బిజేపి నాయకురాలు తుల ఉమ పార్టీకి రాజీనామా

(మొదటిపేజీ తరువాయి)

చైర్ పర్సన్ గా కూడా సేవ చేసే భాగ్యం లభించింది. ఈ ప్రాంత ప్రజలతో నాకు ఉన్న అను బంధాన్ని ఈ ఎమ్మెల్యే టిక్కెట్లు తెంపలేవు. నా ప్రజాసేవలో నేను ప్రజలకు మరింత చేరువవు తానుని తెలిపారు. మహిళా సాధికారత, మహిళలకు చట్టసభల్లో సముచిత స్థానం అని చెప్పే మీ రు ఓ బీసీ మహిళనైన నన్ను ఇలా అవమానించడం బాధించింది. ఇంతటి అన్యాయం చేసిన పార్టీలో నేను కొనసాగాలేను. బీజేపీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పదవికి రాజీనామా చేస్తున్నాను. నా వెన్నంటి ఉన్న నాయకులు, కార్యకర్తలు, ప్రజల అభిప్రాయం మేరకు త్వరలోనే ఓ నిర్ణయం తీసుకుంటాను. నా వెన్నంటే ఉన్న నా గొల్ల కురుమలకు, బడుగు బలహీనవర్గాల ప్రజలకు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులకు, ఈ ప్రాంత ప్రజలకు జీవితాంతంరుణపడిఉంటానని,వారిఅభ్యున్నతి కొరకు నిరంతరం కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## అగ్ని ప్రమాదాలకు నిలయంగా మారిన హైదరాబాద్


**హైదరాబాద్,నవంబర్13 :** నాంపల్లి బజార్ ఘాట్‌లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్ అగ్ని ప్రమాదాలకు నిలయంగా మారిపోయిందన్నారు. వరుస అగ్ని ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం నివారణ చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ రోజు ఒక అపార్ట్‌మెంటులో జరిగిన అగ్ని ప్రమాదంలో 9 మంది మృతి చెందడం బాధాకరమైన విషయమన్నారు. అపార్ట్‌మెంటు సెల్లార్‌లో కారు మరమ్మతులు ఏంటని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెసిడెన్షియల్ ఏరియాలో కెమికల్ డ్రమ్ములు ఎలా నిలువ చేశారని ప్రశ్నించారు. ఈ విషయంలో సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మృతులకు ప్రగాఢ సంతాపం. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని రేవంత్ కోరారు.

## కాంగ్రెస్ శ్రేణులు అందరూ కలిసి కష్టపడి పని చేయాలి : పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం,నవంబర్13:** ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఖమ్మం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 30 న జరగబోయే ఎన్నికల్లో ఖమ్మం నుంచి తుమ్మల నాగేశ్వరరావు, పాలేరు నుంచి తాను, కొత్తగూడెం నుంచి కూనంనేని సాంబశివరావు పోటీలో ఉన్నామని తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు అందరూ కలిసి కష్టపడి పని చేస్తేనే విజయం మనది అవుతుందన్నారు. కనిపించని శక్తి కాంగ్రెస్ కార్యకర్తలని.. ఆ శక్తితోనే అనుకున్న ఫలితాలు మనవి అవుతాయన్నారు. ఖమ్మంలో తుమ్మల నాగేశ్వరరావు గెలుపు నల్లేరుపై నడకేనని పొంగులేటి తెలిపారు. ఈ ఎన్నికల్లో 78 సీట్లు కాంగ్రెస్‌వేనన్నారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయనున్నారని పొంగులేటి జోస్యం చెప్పారు. తుమ్మల నాగేశ్వరరావును కార్యకర్తలు కష్టపడి గెలుపించుకోవాలన్నారు. ఖమ్మంలో డబ్బును నమ్ముకొని గెలుస్తానాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కలలు కంటున్నారన్నారు. డబ్బు గెలుస్తుందా? కార్యకర్తలను నమ్ముకున్న తుమ్మల నాగేశ్వరరావు గెలుస్తారా ..? అనేది తేలాల్సి ఉందన్నారు. డబ్బు మదంతో కేసీఆర్ విర్రవీగుతున్నారని.. ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పొంగులేటి తెలిపారు.

## బీఆర్ఎస్ నేతలు మన ఇళ్లల్లోకి వస్తే తిరగబడండి.. తరిమికొట్టండి : సీతక్క



**హైదరాబాద్,నవంబర్13 :** ములుగు కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభు త్వంపై తీవ్రస్థా యిలో ధ్వజమెత్తారు. "నన్ను ఓడించేందుకు రూ.200 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ములు గులో పోటీ చేస్తోంది నాగజ్యోతి కా దు.. కేసీఆర్, కేటీఆర్. దొంగ నోట్లు కూడా పంచుతున్నారని, గ్రామాల్లో మద్యం ఏరులై పారుతోందన్నారు. 'సీతక్క మంత్రి అవుతుందంట' అం టూ హేళన చేస్తున్నారని, బ డుగు బలహీనవర్గాలు మంత్రులు కావ ద్దా, ఇంకా దొరల చేతిలో బందీలు గా బతుకుదామా?, దొరల తెలంగాణ కావాలా.. ప్రజల వద్దకే పాలన అందించే కాంగ్రెస్ పార్టీ కావాలో ప్రజలే తేల్చుకోవాలి. మనకు ఇల్లు, పోడు భూములకు పట్టాలు, మన పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వని బీఆర్ఎస్ నేతలు మన ఇళ్లల్లోకి వస్తే తిరగబడండి.. తరిమి కొట్టండి." అని సీతక్క పిలుపునిచ్చారు.

## మృతి చెందడం అత్యంత బాధాకరం : భట్టి



**హైదరాబాద్,నవంబర్13 :** నాంపల్లి బజార్‌ఘాట్ అగ్నిప్రమాదంపై సీఎల్పీ నేత భట్టి విక్రమార్క వ్యక్తం చేశారు. నాంపల్లి బజార్ ఘాట్ అపార్ట్‌మెంట్‌లో జరి గిన అగ్ని ప్రమాదంలో 9 మంది మృతి చెందడం అత్య ంత బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలియజేశారు. అగ్ని ప్రమాదంలో గాయపడిన వారికి యుద్ధ ప్రాతిపదికన మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. మృ తుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకో వాలన్నారు. అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ జరపా లని డిమాండ్ చేశారు. అలాగే నాంపల్లి అగ్నిప్రమాద ఘట నను సందర్శించడానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఫిరోజ్‌ఖాన్‌ను ఎంఐఎం (ఓఎం) కార్యకర్తలు అడ్డుకోవడాన్ని భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు.

# నాంపల్లిలోని బజార్ ఘాట్‌లో అగ్నిప్రమాదం



దక్కించుకునేందుకు పరుగులు తీస్తూ మరికొందరు.. అత్యంత దయనీయస్థితిలో సజీవ దహనమయ్యారు. హైదరాబాద్ నాంపల్లిలో జరిగిన ఘోర అగ్నిప్రమాదం.. 9మందిని బలితీసుకుంది. గాయపడిన మరో 20 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నిమిషాల్లోనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని.. మంటలు అదుపులోకి తీసుకొచ్చారు. కానీ, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ప్రమాదం నుంచి తప్పించుకునేందుకు అపార్ట్‌మెంట్‌లో ఉన్న ముగ్గురు మెట్ల ద్వారా కిందికి వస్తూ.. మంటల ధాటికి సజీవదహనమయ్యారు. మరో కుటుంబానికి చెందిన ఆరుగురు ఇంట్లోనే ఉండిపోయి.. పొగ కమ్మేసి, ఊపిరాడక చనిపోయారు. పెద్దఎత్తున ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక, జీహెచ్ఎంసీ, ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది మంటలను అదుపుచేసి అపార్ట్‌మెంట్లోకి ప్రవేశించారు. అప్పటికే ప్రాణాలు కోల్పోయిన 9 మంది మృతదేహాలను బయటికి తీసుకువచ్చారు. అపస్మారక స్థితిలోకి వెళ్లిన మరో 2 ఇళ్లకు చెందిన 8 మందిని కిందికి తీసుకువచ్చారు. చనిపోయిన వారిలో మహ్మద్ ఆజాం, ఆయన భార్య రెహానా సుల్తానా, కుమార్తెలు ఫైజా సమీన్, బీడీఎస్ డాక్టర్ తహూరా ఫర్హీన్, ఆమె పిల్లలు తూభ, తరూబా ఉన్నారు. అలాగే మరో కుటుంబానికి చెందిన జాకీర్ హుస్సేన్, ఆయన భార్య నికత్ సుల్తానా, వారి కుమారుడు హసీబ్ -ఉర్ -రెహమాన్ ఉన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఉస్మానియా మార్చురీకి తరలించిన పోలీసులు.. గాయపడిన వారికి అదే ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. రమేశ్ జైస్వాల్ అనే భవన యజమాని కొన్నేళ్లుగా తన ఇంట్లో రసాయనాల గోదాము నిర్వహిస్తున్నాడు. కూలర్ల డబ్బాలతో పాటు.. గేట్లకు బిగించే షీట్లను తయారు చేసేందుకు ఈ రసాయనాలను ఉపయోగిస్తారు. కెమికల్స్‌తో పాటు ఇతర ముడిసరుకులను గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఉన్న గోదాములో ఉంచాడు. పైనున్న 4 అంతస్తులను అద్దెకు ఇచ్చి.. ఇంటికి సమీపంలోనే శ్రీబాలాజీ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో దుకాణం నిర్వహిస్తున్నారు.

రసాయనాలు కావాల్సిన వాళ్లు ఎవరైనా దుకాణానికి వస్తే.. గోదాములో ఉన్న డ్రముల్లోంచి డబ్బాలు నింపి, దుకాణం వద్దకు తీసుకొచ్చి విక్రయిస్తుంటారు. ఈ క్రమంలోనే గతేడాది ఇదే ఇంట్లో రసాయనాలు పడి వాచ్‌మెన్ కుమార్తెకు తీవ్ర గాయాలైనట్లు స్థానికులు చెబుతున్నారు. తాజాగా జరిగిన అగ్నిప్రమాదం తీవ్రత పెరిగి.. 9 మంది చనిపోవడానికి ఈ రసాయనాలే కారణమని తేలింది. మంటలను అదుపులోకి తెచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది నీళ్లు చల్లితే.. రసాయనాల్లో కలిసి రహదారి మొత్తం జిడ్డు జిడ్డుగా మారింది. సహాయక చర్యలు చేపట్టే జీహెచ్ఎంసీ సిబ్బందితో పాటు.. పలువురు మీడియా ప్రతినిధులు జారి కిందపడిపోయారు. రహదారి మొత్తం రసాయనాలతోనే నిండిపోయింది. దాదాపు 50 డ్రమ్ములకు పైగా రసాయనాల డ్రమ్ములను గోదాములో నుంచి బయట పడేశారు. ఆ డ్రమ్ములకు మంటలు వ్యాపించి ఉంటే ప్రమాద తీవ్రత మరింత పెరిగి చుట్టుపక్కల ఉన్న ఇళ్లకు మంటలు వ్యాపించే ప్రమాదముండేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. భవనం కింద రసాయన గోదాము నిర్వహిస్తూ పైన అద్దెకిచ్చినట్టు పలుమార్లు ఫిర్యాదుచేసినా..

అధికారులెవరూ పట్టించుకోలేదని కాలనీవాసులు వాపోతున్నారు. సికింద్రాబాద్ లో గత ఏడాది సెప్టెంబర్‌లో రూబీ హోటల్ ఘటన, ఈ ఏడాది జనవరిలో దక్కన్ మాల్ , మార్చిలో స్వప్నలోక్ అగ్నిప్రమాదాలు తీవ్రవిషాదాలను మిగిల్చాయి. ఈ 3 ఘటనల్లో 29 మంది దుర్మరణం చెందగా.. తాజాగా అదే తరహాలో నాంపల్లిలో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో.. 9 మంది ప్రాణాలు కోల్పోవటం నగరవాసులను ఆందోళనకు గురిచేస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న వ్యవహారాలపై జీహెచ్ఎంసీ ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు. ఈ ఘటనపై దర్యాప్తు వేగవంతం అయింది. భవన యజమాని కోసం పోలీసులు గాలిస్తున్నారు. భవన యజమాని రమేష్ జైస్వాల్‌కు ప్లాస్టిక్ తయారు చేసే ఇండస్ట్రీ ఉంది. దానికి సంబంధించిన కెమికల్ డ్రమ్స్‌ను ఈ అపార్ట్‌మెంట్ గ్రౌండ్‌ఫ్లోర్లో నిల్వచేశారు. 150 డబ్బాలకుపైనే ఇక్కడ ఉంచారు. ఇవాళ జరిగిన అగ్నిప్రమాదంలో ఒక్కసారిగా డబ్బాలు ఒక్కసారిగా పేలిపోయాయి. మంటలు, దట్టమైన పొగ క్షణాల్లోనే అపార్ట్‌మెంట్ మొత్తాన్ని చుట్టుముట్టేశాయి. ఆ సమయంలో 5 అంతస్తుల అపార్ట్‌మెంట్‌లో మొత్తం 21 మంది ఉన్నారు. వీరిలో నాలుగు నెలల చిన్నారి సహా 9 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఇద్దరు బంధువుల ఇంటికి వచ్చి ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారంతా అక్కడ అద్దెకు ఉంటున్నవారేనని పోలీసులు తెలిపారు. ఈ అగ్ని ప్రమాదం ఉదయం 9.30 గంటల సమయంలో జరిగింది. గ్రౌండ్‌ఫ్లోర్‌లో గ్యారేజ్ ఉండటంతో కారు రిపేర్ చేస్తుండగా మంటలు వచ్చాయని కొందరు చెబుతున్నారు. అదే సమయంలో అక్కడ నిల్వ ఉంచిన డీజిల్, కెమికల్ డ్రమ్ములకు మంటలు అంటుకోవడంతో ప్రమాద తీవ్రత మరింత పెరిగిందంటున్నారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనాస్థలికి నాలుగు ఫైరింజన్లతో అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చాయి.

## పలువురు పోలీసు అధికారుల బదిలీ

### హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో సీఈసీ చర్యలు

### పోలీసు అధికారుల బదిలీకి ఆదేశాలు జారీ

**హైదరాబాద్,నవంబర్13 :** రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియను కేంద్ర ఎన్నికల కమిషన్ నిశితంగా పరిశీలిస్తోంది. రాజకీయ పార్టీలకు ఎవరైనా అధికారులు అనుకూలంగా వ్యవహరిస్తున్నారే ఫిర్యాదులు రాగానే సీఈసీ స్పందిస్తోంది. దర్యాప్తు చేసిన తర్వాత ఆరోపణలు నిజమని తేలితే సదరు అధికారులపై చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే పలువురు ఐఏఎస్?, ఐపీఎస్?లను బదిలీ చేసిన ఎన్నికల కమిషన్.. పోలీసు అధికారుల బదిలీకి ఆదేశాలు జారీ చేసింది. దీంతో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో తాజాగా మరికొంత మంది పోలీసు అధికారులు బదిలీ అయ్యారు. అధికార పార్టీ బీఆర్?ఎస్?కు పోలీస్, ఎక్సైజ్ అధికారులు అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ బీజేపీ నేత, సనత్‌నగర్ నియోజకవర్గ అభ్యర్థి మర్రి శశిధర్ రెడ్డి.. సీఈఓ వికాస్‌రాజ్‌కు కొన్ని రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. అంతే కాకుండా కాంగ్రెస్, బీఎస్పీకి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థుల నుంచి సైతం ఎన్నికల సంఘానికి పలు ఫిర్యాదులు వెళ్లాయి. వాటిపై నిజానిజాలు తెలుసుకుంటున్న ఎన్నికల సంఘం.. ఆ తర్వాత చర్యలు చేపడుతోంది. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే 10 మంది ఐపీఎస్?లతో పాటు పలువురు ఐఏఎస్?లు బదిలీ అయ్యారు. ఆ తర్వాత కరీంనగర్ కలెక్టర్, పోలీస్ కమిషనర్ బదిలీకి సీఈసీ ఆదేశాలు జారీ చేయడంతో ఆ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి చర్యలు తీసుకున్నారు. వచ్చే ఫిర్యాదుల ఆధారంగా కేంద్రం ఎన్నికల సంఘం నిఘా పెడుతోంది. రాజకీయ పార్టీల ప్రచారం ముమ్మరమయ్యేకొద్దీ.. కొంత మంది అధికారులపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. బీఆర్?ఎస్? అభ్యర్థులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ విపక్ష నాయకులు ఫిర్యాదులు చేస్తున్నారు. రెండు నెలల క్రితం జరిగిన బదిలీల్లో పూర్తిగా అధికార పార్టీకి అనుకూలంగా ఉండే వాళ్లకే పోస్టింగ్‌లు దక్కాయని ఇతర రాజకీయ పార్టీలు ఆరోపిస్తున్నాయి. తగిన ఆధారాలు ఉన్న వాళ్లను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బదిలీలు చేస్తున్నారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 2 రోజుల క్రితం 14 మంది సీఐలను సీపీ సందీప్ శాండిల్య బదిలీ చేశారు. బోరబండ, సైఫాబాద్ పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్‌లో పనిచేసే పలువురు సీఐలను బదిలీ చేశారు. ఎస్?ఆర్?నగర్ సీఐగా పనిచేసిన సైదులును బదిలీల్లో భాగంగా కీలకమైన ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్‌కు పంపించారు. రాజకీయ పలుకుబడితోనే మంచి పోస్టింగ్ దక్కిందనే ఆరోపణలు వచ్చాయి. ప్రస్తుతం ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు వెళ్లడంతో సైదులును సైబర్ క్రైమ్స్‌కు బదిలీ చేశారు. అచ్చంపేటలో శనివారం రాత్రి గొడవలు జరిగాయి. ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై దాడి జరిగింది. కాంగ్రెస్ కార్యకర్తలే చేశారంటూ ఆయన ఆరోపించారు. పోలీసుల సహకారంతో గువ్వల బాలరాజు డబ్బులు పంచుతుండగా అడ్డుకోవడానికి వెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలనే సీఐ అనుదీప్ కొట్టడంతో పాటు బెదిరింపులకు దిగారని పీసీసీ నాయకులుకేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు.

## ఒకటి, రెండవ అంతస్తులో ఉన్న వాళ్లే మృత్యువాత

**హైదరాబాద్,నవంబర్13:** నాంపల్లిలోని ఓ అపార్టుమెంటులో జరిగిన ఘోర అగ్నిప్రమాదానికి కారకుడిగా భవన యజమాని రమేష్ జైస్వాల్‌ను గుర్తించారు. ఐదు అంతస్తుల భవనంలో రమేష్ జస్వాల్ భారీగా కెమికల్ డబ్బాలు నిల్వచేశారు. రమేష్ జైస్వాల్‌కి ప్లాస్టిక్ తయారు చేసే ఇండస్ట్రీ ఉన్నట్లుగా గుర్తించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో పెద్ద ఎత్తున కెమికల్స్ నిల్వచేయడం జరిగింది. 150 పైగా కెమికల్ డబ్బాలను రమేష్ జైస్వాల్ నిల్వ చేయడం జరిగింది. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న కెమికల్ డబ్బాలో ఒకసారిగా అగ్నిప్ర మాదం చోటు చేసుకుంది. కెమికల్ డబ్బాల లో అగ్నిప్రమాదం సంభవించడంతో ఒక్కసా రిగా భవనమంతా మంటలు వ్యాపించాయి. ఒకటి, రెండవ అంతస్తులో ఉన్న వాళ్లే మృత్యువాత పడ్డారని పోలీసు అధికారులు తెలిపారు. మూడు నాలుగు అంతస్తుల్లో ఉన్నవాళ్లుసేఫ్‌గా ఉన్నారని పోలీసులు తెలిపారు. మూడు నాలుగు అంతస్తుల్లోని వారిని రక్షించారు. మృతుల్లో దట్టమైన పొగలతో ఊపిరాడక చనిపోయిన వారు కొందరైతే.. సజీవదహనమైన వారు మరికొందరున్నారు. చనిపోయిన వాళ్లంతా ఒకే కుటుంబానికి చెందిన వాళ్ళుగా పోలీసులు అనుమానిస్తున్నారు. భవనంలో డీజిల్, పెట్రోల్ ఆయిల్ లేదని పోలీసులు తెలిపారు. మంటలకు కెమికల్ డబ్బాలే కారణమని పోలీసులు తేల్చారు.

నాంపల్లి బజార్ ఘాట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోవడం పెను విషా దాన్ని నింపింది. ఈ ఘటనకు సంబంధిం చిన వివరాలను రెస్క్యూ చేసిన ఫైర్‌మాన్ ఆదర్శ్ మీడియాకు వివ రించారు. ఆదర్శ మాట్లాడుతూ నాంపల్లిలో అగ్నిప్రమాదం జరిగిందని తమకు సమా చారం వచ్చిందని.. వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని రెండు, మూడు అంతస్థుల్లో ఉన్నవారిని రెస్క్యూ చేసినట్లు తెలిపారు. తమ చేతులతో 21 మందిని రెస్క్యూ చేశామన్నారు. ఒక చిన్న పాపను కూడా చేతులతో ఎత్తుకొని వెళ్లి హాస్పిటల్‌కు తరలించినట్లు ఫైర్ మాన్ వెల్ల డించారు. రెండో అంతస్థులో ఉన్న ఆరు మంది పొగపీల్చి అపస్మారకస్థితి లోకి వెళ్లా రని.. లోపలికి వెళ్లి చూసేసరికి ప్రాణాలు కోల్పోయారన్నారు. మూడు, నాలుగు అంతస్థుల్లో ఉన్న వారు గాయాలపాల య్యారని.. వెంటనే ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. తాము లోపలికి వెళ్లే సమయంలో దట్టమైన పొగలు, మంటలు భారీగా ఉన్నాయన్నారు. ఆ పొగకు మంటలకు భయపడి మహిళలు డోర్లు మూసివేయడంతో పొగ మొత్తం చుట్టుకుందన్నారు. ఆ పొగ పీల్చి ప్రాణాలు కోల్పోయారన్నారు. వారిని కాపాడాలని ఎంతో ప్రయత్నం చేశామని.. కానీ దురదృష్టశాత్తు ప్రాణాలు పోయాయని తెలిపారు. ఇప్పుడు రెస్క్యూ ఆపరేషన్ పూర్తి అయిందన్నారు. మరోసారి మంటలు వ్యాపిం చకుండా లోపల ఉన్న ముడి పదార్థాన్ని బ యటకు తరలించామని ఆదర్శ్ వెల్లడించారు. నాంపల్లి బజార్‌ఘాట్ అగ్నిప్రమాద మృతుల కుటుంబాల తెలంగాణ ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ప్రకటించింది. మృతుల కుటుం బాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చెప్పున ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు మంత్రి కేటీఆర్ ప్రకటించారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ ఘటనా స్థలికి చేరు కున్నారు. అక్కడి పరిస్థితిని పరిశీలిం చారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## కరెంట్, రైతుబంధుపై కేసీఆర్ మతిలేని మాటలు



రూ.15,000 పెట్టుబడి సాయం, వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగించే కూలీలకు ప్రతి ఏటా రూ.12,000, వరి పంట పండించే రైతులకు.. మద్దతు ధరకు అదనంగా మరో రూ.500 బోనస్ కింద కలిపి చెల్లిస్తామన్నారు. సీఎం కేసీఆర్.. డబుల్‌బెడ్ రూం ఇళ్లు ఇస్తానని చెప్పి మోసం చేశారని దుయ్యబట్టారు. తాను మాత్రం పంజాగుట్టలో రూ. 2000కోట్లతో ఇంద్రభవనం నిర్మించుకున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో ఇల్లులేని వారికి ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు ఆర్థిక సాయం చేస్తామన్నారు. మహాలక్ష్మి పేరుతో మహిళలకు ప్రతి నెలా రూ.2500, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్.. ఇవ్వనున్నట్లు తెలపారు. ఆడపిల్లల పెళ్లికి రూ. లక్షతో పాటు.. తులం బంగారం ఇస్తామన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు గృహలక్ష్మి కింద నెలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు. కాంగ్రెస్ వస్తే రైతుబంధు బంద్ చేస్తామని.. కేసీఆర్ మతిలేని మాటలు మాట్లాడుతున్నారు. రైతుబంధును మేమేందుకు బంద్? చేస్తాం. రాష్ట్రంలో రైతుభరోసా కింద రైతులకు, కౌలు రైతులకు ఎకరాకు రూ. 15,000 పెట్టుబడి సాయం అందిస్తామని అన్నారు.

## ఓటంటే మన ఐదేళ్ల భవిష్యత్



ఎవరైతే నాయకులు నిలబడ్డరో వీళ్ల వెనుక చాలా పెద్ద పార్టీలున్నాయ్. అభ్యర్థి కమిట్‌మెంట్, వారి వెనుక ఉన్న పార్టీ చరిత్రను చూడాలి. వారికి అధికారం ఇస్తే ప్రజలకు ఏం చేస్తారనే విషయాలను గమనించాలి. ప్రజాస్వామ్యం పరిణితి అంటేనే ఇదేనన్నారు. మనల్ని కరువు గురి చేసింది ఇదే కాంగ్రెస్ పార్టీ కదా.. కృష్ణా, గోదావరి రెండు నదులు ఈ రాష్ట్రం నుంచి పారుతుంటే గుక్కెడు నీళ్లియ్యక.. మంచినీళ్లకు, సాగునీటికి సావగొట్టి చావగొట్టిన పార్టీ ఏది తెలంగాణ వచ్చిన నాడు కరెంటు లేదు. చాలా భయంకరమైన పరిస్థితి. సంసారం చక్కదిద్దినట్లు ఒక్కొక్కటి చేసుకుంటూ పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేసింది. మీ అందరికీ మనవి చేస్తున్నా. గతంలో కరెంటు లేకుంటే. ఈ రోజు ఎందుకు ఉన్నది? ఎవరి వల్ల ఉన్నదో ఆలోచన చేయాలి. ఓటు ఆషామాషీగా వేయొద్దు. అంత ఈజీ కాదు. మీ సంవత్సరాల భవిష్యత్‌ను నిర్ణయిస్తుంది. చాలా జాగ్రత్తగా ఓటు వేయాలి. ఒకటి ఒకటి ఎలా చేసుకుంటు వచ్చామో మీ ముందున్నదని అన్నారు.గోదావరి, పాకాల 60 సంవత్సరాల డిమాండ్. ఒక్క సుదర్శన్ రెడ్డి పట్టుబట్టి చేయించిన విషయం నిజం కాదా? మీరు ఆలోచన చేయాలి. గతంలో యాసంగిలో ఎంత పంట పండేది? 30-35వేల ఎకరాలు పారేది కాదు. ఇవాళ 1.30లక్షల ఎకరాలు యాసంగిలో నర్సంపేటలో పంటలు పడుతున్నయ్. ఇది సుదర్శన్‌రెడ్డి చేసిన పుణ్యమే. మీద ప్రభుత్వం ఉన్నా పట్టించుకునే ఎమ్మెల్యే ఉంటే అయితది.. లేకపోతే కాదు. సుదర్శన్ రెడ్డి కన్నా ముందు ఎంత మంది ఎమ్మెల్యేలు నర్సంపేటకు కాలేదు. పెద్దపెద్ద సిపాయిలున్నరు. వారంతా చేయలేకపోరు కానీ, సుదర్శన్‌రెడ్డే ఈ రోజు పాకాల కింద ఆయకట్టు కింద ధోకా లేకుండా చేసింది అవునా కాదా? ఆలోచన చేయాలి. కృష్ణా, గోదావరి రెండు నదుల మధ్య ఉండే తెలంగాణ మంచినీళ్లకు ఎందుకు బాధపడ్డాం ? మేం అధికారంలోకి వచ్చా ఒక్కో సమస్యను పరిష్కరించుకుంటూ వచ్చాం. మిషన్ భగీరథ మొదలుపెడితే క్లియర్‌గా చెప్పాను. ఐదేళ్లలో కంప్లీట్ చేసి మీకు నీళ్లందివ్వకపోతే వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ నిలవడదు.. ఓట్లు అడగమని చెప్పాం' అంటూ గుర్తు చేశారు. రెండు నదులు ఉండగా గత ముఖ్యమంత్రులు మంచినీళ్లు ఎందుకివ్వలేదు. భారతదేశంలో ప్రతి గిరిజన గూడానికి, ప్రతి లంబాడి తండాకు.. నల్లా పెట్టి నీరిచ్చే రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. ఉత్తరప్రదేశ్‌లో గంగానది ఉంటది. ఆ రాష్ట్ర ముఖ్యమంతి లుంగీ వేసుకొని ఊపుకుంటూ ప్రచారం చేయడానికి మన వద్దకు వస్తడు. గంగా నది ఉండే ఉత్తరప్రదేశ్‌లో కూడా ఇవాళ్టికి కూడా మంచినీళ్లకు దిక్కులేదు. అనేక నదులుండే రాష్టాల్లోన్రూ నీళ్లు రావడం లేదు. కమిట్‌మెంట్ ఉంటే.. చేయాలనే పట్టుదల ఉంటే.. ఆడబిడ్డల భుజాలు కాయలు కావొద్దంటూ నీళ్లు వస్తయ్ లేకపోతే రావ్. బీఆర్ఎస్ సీరియస్‌గా తీసుకుంది కాబట్టి.. ఎమ్మెల్యే ఎక్కడికక్కడ పని చేయడంతో నీళ్లు వచ్చాయి. నర్సంపేట బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి పై వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిల కక్ష కట్టిందని సీఎం కేసీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. సుదర్శన్ రెడ్డిని ఓడించేందుకు షర్మిల డబ్బు కట్టలు పంపుతుందట మీరు తిప్పికొట్టి పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఈ ఎన్నికల్లో గెలిపించాలి. ప్రజలు పార్టీల చరిత్రలు చూసి ఓటెయ్యండి. ఉన్న తెలంగాణను ఊడగొట్టిన పార్టీ కాంగ్రెస్. ఓటు అంటే ఆశామాషీ కాదు... తలరాతలు మార్చే గీత. పాఖాల ఆయకట్టుకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నీరు అందించారు. గతంలో నర్సంపేటలో ఎవరూ చేయని అభివృద్ధిని పెద్ది సుదర్శన్ రెడ్డి చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఎవుసం అంటే తెలియదు కానీ ఆయన కూడా వ్యవసాయం గురించి మాట్లాడుతున్నారు. వరంగల్ వెళ్లాల్సిన మెడికల్ కాలేజీని పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేటకు తీసుకొచ్చారు. తెలంగాణలో అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కేసీఆర్ పిలుపునిచ్చారు.

# విచ్చలవిడి మద్యం అమ్మకాలపై నిలదీసేదెవరు ?

తెలంగాణ ఎన్నికల ప్రచారంలో ఎవరి ఎత్తుగడలు వారివే. కులాల సమీకరణాలు..వర్గాలను చేరదీయడం.. తాయిలాలు ప్రకటించడం.. షరా మామూలుగా సాగుతోంది. సంక్షేమపథకాలు వివరించడంతో ఓటర్లను ఆకట్టుకునే ప్రలోభాలు సాగుతున్నాయి. అయితే ప్రధాన సమస్యలను ఏ రాజకీయ పార్టీ కూడా తమ ప్రచారంలో ప్రస్తావించడం లేదు. విచ్చలవిడిగా మద్యం అమ్మకాలపై ఎక్కడా ప్రస్తావించడం లేదు. మద్యం అమ్మకాలతో తెలంగాణలో విపరీతంగా ఆదాయం పెరిగింది. ప్రభుత్వా నికి ప్రధాన ఆదాయ వనరుగా మారింది. దీంతో ఎక్కడా ..ఎవరు కూడా దీనిగురించి ప్రస్తావించడం లేదు. కనీసం మహిళలు కూడా మద్యం అమ్మకాలపై ప్రశ్నించడం లేదు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత గ్రామాల్లో మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా సాగిస్తున్నారు. బెల్టు షాపుల సంగతి చెప్పక్కర్లేదు. కనీసం మహిళలు కూడా ఎక్కడా నిలదీయడం లేదు. ఎందుకు ఇలా మద్యాన్ని విచ్చలవిడిగా అమ్ముతున్నారో అధికారి పార్టీ కూడా చెప్పడం లేదు. ఎందుకు ఈ విచ్చలవిడితనమని విపక్ష పార్టీలు కూడా అడగడం లేదు. మొత్తంగా ఈ ఎన్నికల్లో మద్యం అమ్మకాలు పెద్దగా సాగుతున్నాయి. ఊరూవాడా మద్యం మత్తులో తూగుతున్నారు. ఎన్నికల్లో గెలిస్తే ఇది చేస్తాం.. అది చేస్తాం అని చెబుతున్న రాజకీయ పార్టీలు, లిక్కర్ ప్రవాహాన్ని అరికడతామని మాత్రం చెప్పడం లేదు. విచ్చలవిడి లిక్కర్ అమ్మకాల వల్ల రాష్ట్రంలో లక్షల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. వేలమంది మద్యానికి బానిలయ్యారు. ఇల్లుగుల్ల చేసి మద్యాన్ని తాగుతున్నారు. మహిళలు చిన్న వయసులోనే భర్తుల చనిపోవడంతో విధవలుగా మారుతున్నారు. ఆదాయం లేక. పిల్లలను పెంచడానికి అష్టకష్టాలు పడుతున్నారు. లిక్కర్‌ను ఆదాయ మార్గంగా మాత్రమే చూస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇవేవీ పట్టించు కోవడం లేదని ఇన్నేండ్లుగా ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. మద్యం అమ్మకాలతో తెలంగాణ ఆదాయం పెరుగుతున్న సగటుజీవులు బలవుతున్నారన్న విషయాన్ని పెద్దగా పట్టించుకోవడం లేదు. మద్యం అమ్మకాలను పెంచుకోవడానికి ఎక్సైజ్ అధికారులకు టార్గెట్లు పెట్టి ప్రభుత్వం పని చేయిస్తోందని ఆరోపించాయి. ఇప్పుడు ఎన్నికల ప్రచారంలోనూ మద్యం ఏరులై పారుతోంది. ఎన్నికల్లో గెలిస్తే మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని ఓ పార్టీ, రూ.3 వేల చొప్పున ఇస్తామని మరో పార్టీ హామీ ఇచ్చాయి. కానీ, తమ పార్టీలు అధికారంలోకి వస్తే లిక్కర్ ను కట్టడి చేస్తామని మాత్రం ఏ పార్టీ చెప్పలేదు. ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే బెల్టు షాపులను అరికడతామని చెబుతోంది. అయితే, మద్యం షాపులను తగ్గిస్తామని, తాగుడు అలవాటును మాన్పించే చర్యలు తీసుకుంటామని ఆ పార్టీ కూడా చెప్పడం లేదు. లిక్కర్‌ను ఆదాయ మార్గంగా చూస్తున్న ప్రభుత్వాలు, ఇప్పుడు దాన్నే ఉపాధి అంశంగా ప్రమోట్ చేస్తున్నాయి. ప్రస్తుతం వైన్ షాపుల కేటాయింపులో గౌడ సామాజిక వర్గానికి 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే షాపుల కేటాయింపులో గౌడ్లకు రిజర్వేషన్లను 25 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ గ్యారంటీ ఇచ్చింది. అయితే మందు అమ్మకాలు అనేది ప్రభుత్వ ఆదాయంతో పాటు, వివిధ సామాజిక వర్గాల ఉపాధి అంశంగా మారిపోతోంది. భవిష్యత్‌లో వైన్ షాపులను తొలగించాలని ప్రభుత్వాలు నిర్ణయం తీసుకుంటే, తమ ఉపాధిని దెబ్బ తీసే చర్యగా ఆయా సామాజిక వర్గాలు భావించే ప్రమాదం కూడా ఉంటుంది. లిక్కర్‌ను ఆదాయంగా మార్చుకున్న ప్రభుత్వాలు, దీన్ని ఒక సాకుగా చూపి వైన్ షాపుల సంఖ్యను తగ్గించకపోగా, ఉపాధి కల్పన పేరిట మరిన్ని షాపులను పెంచే ప్రమాదం లేకపోలేదు. ఈ పదేండ్లలో మన రాష్ట్రంలో మద్యం అమ్మకాలు అతి భారీగా పెరిగిపోయాయి. సగటున ప్రతి రెండు గ్రామాలకు ఒక వైన్ షాపును ప్రభుత్వం ఓపెన్ చేయించింది. వీటికి అనుబంధంగా ప్రతి గ్రామానికి రెండు, మూడు బెల్టు షాపులు నడుస్తున్నయి. ఈ విచ్చలవిడి అమ్మకాలతో లక్షల మంది మద్యానికి బానిసలయ్యారు. తాగి తాగి రోగాల బారిన పడి, ట్రీట్‌మెంట్ కోసం ఆస్తులు అమ్ముకుని రోడ్డున పడుతున్నారు. అనారోగ్యంతో, యాక్సిడెంట్లతో ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ తాగుడు వ్యవహారంతో వేల కుటుంబాలు పేదరికంలోకి వెళ్తున్నాయి. తాగుడుకు అలవాటు పడిన వ్యక్తులు పనిచేయడానికి కూడా బద్దకిస్తున్నారు. మద్యం కొనడానికి డబ్బుల కోసం తల్లిదండ్రులను, భార్య, పిల్లలను వేధిస్తున్నారు. ఈ వేధింపులు తట్టుకోలేక తల్లిదండ్రులే తమ బిడ్డలను హత్య చేసిన ఘటనలు రాష్ట్రంలో అనేకం జరిగాయి. తాగుబోతు భర్తను భార్య చంపడం, తాగి వేధిస్తున్న తండ్రిని కొడుకులు, బిడ్డలు చంపడం వంటి అనేక ఉదహరణలు ఉన్నాయి. ఇవన్నింటినీ పట్టించుకోకుండా, మద్యాన్ని ఆదాయ మార్గంగా మాత్రమే ప్రభుత్వాలు చూస్తున్నాయి. తెలంగాణ ఏర్పడినప్పుడు ఏడాదికి రూ. 10 వేల కోట్లుగా ఉన్న లిక్కర్ రెవెన్యూ, ఇప్పుడు రూ.35 వేల కోట్లు దాటింది. ఈసారి ఎన్నికల బరిలో నిలిచిన మహిళల సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ, ప్రచారంలో వారి ప్రాధాన్యం పెరిగింది. గ్రామాల్లో గ్రూపులుగా ఏర్పడి, ఇంటింటికీ తిరుగుతూ ఓట్లడుగుతున్నారు. కానీ ఎక్కడా మద్యం అరికట్టాలని కోరడం లేదు. మద్యంపై సర్కార్ విధానాన్ని తప్పు పట్టడం లేదు. రాజకీయా ల్లో యాక్టివ్‌గా ఉండే మహిళా కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఈ గ్రూపులకు సారథ్యం వహిస్తున్నారు. గతంలో పోటీ చేస్తున్న క్యాండిడేట్ కుటుంబంలోని మహిళలు, ఇంకొంత మంది కార్యకర్తలే ప్రచారంలో చురుగ్గా ఉండేవారు. ఈసారి వీరికి గృహిణులు, చిన్న చిన్న వ్యాపారాలు, ప్రైవేటు ఉద్యోగాలు చేసుకునే వారు తోడయ్యారు. ముఖ్యంగా పాలిటిక్స్‌లో యాక్టివ్‌గా ఉండే పురుషుల కుటుంబాల్లోని మహిళలు ఎక్కువగా పాల్గొంటున్నారు. మద్యం గురించి మాట్లాడితే ఓట్లు రాలవు కనుక వీరు కూడా ఎక్కడా ఈ విషయాన్ని పెద్దగా ప్రస్తావించడం లేదు. అన్ని రాజకీయ పార్టీలు మద్యం నియంత్రణపై తమ విధానాలను ప్రకటించాల్సి ఉంది. ప్రజలు కూడా నిలదీయాల్సి ఉంది.

# సాగునీటి వివక్షత పై ఎలుగెత్తి చాటిన విద్యాసాగర్ రావు

## నవంబర్ 14...ఆర్. విద్యాసాగర్‌రావుజయంతి



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

వలస పాలకుల స్వార్థ పాలనలో, సాగు నీటి రంగంలో జరిగిన అన్యాయాలు, ప్రాజెక్టుల్లో మోసంపై గణాంకాలతో తెలంగాణ జాతిని జాగృతం చేసిన గొప్ప వ్యక్తి విద్యాసాగర్ రావు. తెలంగాణకు నీటి విషయంలో జరిగిన మోసం, ,ప్రాజెక్టులపై జరిగిన అన్యాయంపై విద్యాసాగర్‌రావు చేసిన పోరాటం, అధ్యయనం అనన్య సామాన్యం. సాగునీటి రంగంలో నిపుణులైన విద్యాసాగర్ రావు ఉమ్మడి రాష్ట్రంలో తెలం గాణకు నీటి కేటాయింపుల విషయంపై జరిగిన అన్యాయంపై ఎలుగెత్తి చాటారు. నీటిపారుదల శాఖలో వివిధ పదవులలో, హోదా లలో పని చేసిన ఆయన, టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి కేసీఆర్‌కు ప్రాజెక్టులు, నీటి కేటాయింపులపై ఎప్పటికప్పుడు సమాచారం, సలహాలు ఇస్తూ సందేహాలను నివృత్తి చేసేవారు. సాగునీటి రంగంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ఆయన ఆధార సహితంగా, బహిర్గత పరిచి, ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రేరేపించడంలో, ఉద్యమ తెరాస పార్టీ అధినేతకు వెన్నుదన్నుగా ఉన్నారు. అలా కేసీఆర్‌కు ఉన్న అతి దగ్గర వ్యక్తులలో విద్యాసాగర్ రావు ఆంతరంగిక ముఖ్యులలో ఒకరై పోయారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తన పరి జ్ఞానంతో కొత్త ప్రాజెక్టుల రూప కల్పనలో ఆయన భాగస్వామ్యం విడదీయ జాలనిది, ఆయన పాత్ర నిజంగా మరువలేనిది..



"జయశంకర్ తర్వాత తెలంగాణ జాతికి దక్కిన మరో గొప్ప తెలంగాణ మహానుభావుడు విద్యాసాగర్ రావు" అని కేసీఆర్ చేత ప్రశంసింప బడ్డ తెలంగాణ ముద్దుబిడ్డ ఆయన. ఆర్. విద్యాసాగర్‌రావు (14 నవంబరు 1939 %--% 2017 ఏప్రిల్ 29) తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లాకు చెందిన జాజిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన లక్ష్మమ్మ, రాఘవరావు దంపతులకు విద్యా వంతుల కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న స్థితి, వారి కుటుంబంలో అందరికీ చదువు పట్ల ఆసక్తి కలగడానికి హేతువైంది. వారి గ్రామంలో తొలి సారిగా మెట్రిక్యులేషన్ చేసిన వ్యక్తి రాఘవ రావు కాగా, మొదటి పట్టభద్రులు రాఘవరావు పెద్ద కుమారుడు, మొట్ట మొదటి ఇంజనీరింగ్ పట్టభద్రుడు విద్యాసాగర్‌రావు కావడం విశేషం.

విద్యాసాగర్ రావు 1960లో హైదరాబాదు లోని ఉస్మానియా విశ్వ విద్యాలయము నుండి ఇంజనీరింగ్ లో పట్టభద్రు లయ్యారు. 1979 లో రూర్కీ విశ్వ విద్యాలయం (ప్రస్తుతం ఐఐటి రూర్కీ) లో నీటి వనరుల అభివృద్ధి లో మాస్టర్స్ డిగ్రీని పొందారు. ఆయన 1983లో అమెరికా లోని కొలోరాడో స్టేట్ విశ్వ విద్యాలయం నుండి నీటి వనరుల వ్యవస్థ ఇంజనీరింగులో డిప్లొమా పొందారు. ఆయన 1990లో ఢిల్లీ విశ్వ విద్యాలయం నుండి న్యాయ శాస్త్రంలో పట్టాను కూడా సంపాదించారు.

బీటెక్ పూర్తి అయిన వెంటనే క్యాంపస్‌లోని మహిళా కాలేజీ మెయింటెనెన్స్ ఇంజీనీరుగా ఉద్యోగంలో చేరారు. కళల పట్ల ఆసక్తి కలిగిన ఆయన, ఉద్యోగంలో చేరిన తర్వాత కూడా రాయటం, నాటకాలు వేయడం వంటి హాబీ లకు దూరం కాలేదు. అను దినం సాయంత్రం విధుల నిర్వహణ అనంతరం రవీంద్ర భారతికి వెళ్ళేవారు. హైదరాబాద్‌లో ఉద్యోగం చేసి, అనంతరం ఢిల్లీకి వెళ్లారు. కేంద్రంలో మినిస్ట్రీ ఆఫ్ రైల్వేస్, నీటిపారుదల శాఖలో ఇంజనీరుగా పనిచేశారు. ఢిల్లీలో ఉన్న సమయంలో సాగునీటి విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని తెలుసు కున్నారు. ఉద్యోగం నుండి విశ్రాంతి పొందాక, తరువాత తిరిగి హైదరాబాద్ వచ్చారు. దాదాపు 34 సంవత్సరాల పాటు కేంద్ర జల సంఘం లోనే విధులు నిర్వహిం చడంతో ఆయన దేశ వ్యాప్తంగా జల వనరుల అంశంపై అపారమైన అనుభవం గడించారు.

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల విషయాలపై సమగ్ర అవగాహన, సరైన ఆలోచనను కలిగి ఉండేవారు. 2016 నవంబరులో కాకతీయ విశ్వ విద్యాలయంచే నిర్వహించబడిన "మిషన్ కాకతీయ" ప్రాజెక్టుకు సంబంధించిన సెమినార్ లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆయన ప్రసంగంలో వ్యవసాయ రంగంలో నీటి పారుదల ప్రాజెక్టులపై ప్రభుత్వ విధానాలను సమగ్రంగా వివరించారు.

2014లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (భారతదేశం) ఆయనను "లీడింగ్ ఇంజనీరింగ్ పెర్సనాలిటీస్ ఆఫ్ ఇండియా"గా గుర్తించి, పురస్కార గ్రహీత ను చేసింది. ఆయన ఎన్నో రచనలు చేశారు. పత్రికల్లో రాసిన వ్యాసాలన్నింటినీ కలిపి.. 'నీళ్లు–నిజాలు' పేరుతో పుస్తక రూపంలో ప్రచురించారు. అలా "నీళ్ళు నిజాలు విద్యాసాగర్ రావు"గా పేరెన్నిక గన్నారు. ఎన్. శంకర్ దర్శకత్వంలో వచ్చిన 'జై బోలో తెలంగాణ' చిత్రంలో ఉచిత పాత్రలో నటించారు.ఐక్యరాజ్య సమితి ఇన్విరాన్ మెంటల్ ప్రోగ్రామ్‌లో సభ్యుడిగా, సెంట్రల్ వాటర్ కమిషన్‌లో చీఫ్ ఇంజనీర్‌గా సేవలు అందించిన విద్యాసాగర్ రావు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందారు. 12వ పంచవర్ష ప్రణాళిక రూపకల్పన లోనూ సలహాలు అందించారు. సాగునీటి రంగ రిటైర్డ్ చీఫ్ ఇంజినీరుగా, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల సలహాదారుగా సుపరిచితులు అయిన విద్యా సాగర్‌రావు రచయితగా, నటునిగా చూపిన ప్రతిభ గురించి చాలా మందికి తెలియదు. గిరీషం కలం పేరుతో ఆయన రాసిన రచనలు అనేక పత్రికల్లో ప్రచురించారు. బాల్యంలో కవి సమ్మేళనాలు, నాటకాల ప్రదర్శనలకు వెళ్లేవారు. కాలేజ్ స్థాయి వివిధ పోటీల్లో పాల్గొని, నాటకాలు కూడా వేసేవారు. కొంత కాలం అనారో గ్యానికి గురై, 2017 ఏప్రిల్ 29న హైదరాబాద్‌లో దివంగతులైనారు.

# ఎన్నికల్లో మహిళా ఓటర్లే కీలకం

## కుటుంబాలను ప్రచారంలో దింపుతున్న నేతలు



**హైదరాబాద్,నవంబర్13 :** రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోనూ మహిళల ఓట్లు కీలకంగా మారాయి. రాష్ట్రంలోని 63 నియోజకవర్గాల్లో పురుష ఓటర్ల కంటే, మహిళా ఓటర్ల సంఖ్యే ఎక్కువగా ఉంది. దీంతో ఈసారి మహిళా ఓటర్లను ఆకట్టుకుంటేనే గెలుపు అవకాశాలు ఉంటాయని నాయకులు భావిస్తున్నారు. మహిళా ఓటర్లను ఆకట్టుకోవడానికి అభ్యర్థులు తమ భార్య, బిడ్డలు, కోడళ్లను రంగంలోకి దించారు. తమ పార్టీలోని మహిళా సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులను కలుపుకుని జోరుగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ నువ్వా, నేనా అన్నట్టుగా పరిస్థితి ఉండడంతో, ప్రచారంలో దూకుడు పెంచారు. కుటుంబ సభ్యులను ప్రచార కార్యక్రమాల్లోకి తీసుకురావాలని తమ యాక్టివ్ కార్యకర్తలను నాయకులు కోరుతున్నారు. దీంతో గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తమ భార్య, బిడ్డలను యాక్టివ్ పాలిటిక్స్‌లోకి తీసుకొస్తున్నారు. అందరినీ ఓ చోట చేర్చి ప్రచారం ఎలా చేయాలి.. ఏం మాట్లాడాలి.. తదితర వాటిపై ట్రైనింగ్ ఇస్తున్నారు. పార్టీ మేనిఫెస్టోలోని అంశాలు, పథకాలు, పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు జరిగే లబ్ధి వంటి వాటిపై అవగాహన కల్పించేలా ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఉంటున్నాయి. స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు పెరిగాక, రాజకీయాల్లో మహిళల పార్టిసిపేషన్ పెరిగింది. మహిళా రిజర్వేషన్ ఉన్న ప్రతి చోటా, నాయకులు తమ భార్య లేదా బిడ్డలను పోటీకి దించుతున్నారు. ఇది ఓ రకంగా మహిళలు ఇంటి నుంచి బయటకొచ్చి, కొత్త విషయాలు నేర్చుకునేందుకు తోడ్పాటు అయింది. ఇంకో పదేండ్ల తర్వాత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లోనూ మహిళా రిజర్వేషన్లు అమల్లోకి రానున్నాయి. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ఇందుకు సంబంధించిన చట్టాన్ని కూడా చేసింది. ఏ నియోజకవర్గం మహిళలకు రిజర్వ్ అవుతుందో ఇప్పుడే చెప్పలేని పరిస్థితి. అందుకే ప్రతి నియోజకవర్గంలోనూ ఎమ్మెల్యే అవుదామనుకుంటున్న నాయకులు, తమ భార్యకో, బిడ్డకో ఇప్పట్నుంచే రాజకీయాలు నేర్పించక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఇది కూడా ప్రస్తుతం ప్రచార కార్యక్రమాల్లో మహిళల పార్టిసిపేషన్ పెరగడానికి ఓ కారణమని నాయకులు చెబుతున్నారు.

# సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




**'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...**

**-ఎడిటర్**



# అందరి దృష్టిని ఆకర్శిస్తున్న కామారెడ్డి



**కామారెడ్డి,నవంబర్13 :** గతంలో ఎప్పుడూ లేనంతగా కామారెడ్డికి ప్రాధాన్యం ఏర్పడింది. ఇక్కడి నుంచి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పోటీ చేయడం, ఆయనపై పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి పోటీ పడడంతో దీనికి ఎక్కడ లేని ప్రాధాన్యం ఏర్పడింది. దీంతో దేశం యావత్తూ ఇప్పుడు ఇక్కడి ఎన్నికపై చర్చ సాగుతోంది. కామారనెడ్డిలో కెసిఆర్ ఎందుకు పోటీ చేస్తున్నారన్నది ఒకటయితే...ఎవరు గెలుస్తారన్న దానిపై ఆసక్తి పెరిగింది. నామినేషన్ల పక్రియ పూర్తి కావడంతో ప్రధాన పార్టీలు ప్రచారంపై ఫోకస్ పెట్టారు. ఇప్పటికే కెసిఆర్, కెటిఆర్‌లు ప్రచరాం నిర్వహించారు. రోజువారీ ప్రచారం సాగుతోంది. పిసిసి చీఫ్ రేవంత్ పదిన నామినేషన్ వేయచడంతో పాటు, బిసి డిక్లరేషన్‌ను ఇక్కడి నుంచే విడుదల చేశారు. ప్రజలు కూడా ఇక్కడి ఎన్నికపై ఆసక్తిగా ఉన్నారు. ఇకపోతే ఈ కామరెడ్డి ప్రభావం ఇతర ప్రాంతాలపైనా పడనుంది. దీంతో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లో పోటాపోటీగా ప్రాచరం చేస్తున్నారు. కొందరు నాయకులు తమవంతుగాప్రచారం రోజువారీ ప్రచారంలో సాగుతున్నారు. టికెట్ వచ్చి, నామినేషన్లు వేసిన వారు చురకుగా ప్రాచరంలో దూసుకుపోతున్నారు. కామారెడ్డిలో కేసీఆర్(బీఆర్ఎస్), రేవంత్‌రెడ్డి(కాంగ్రెస్), వెంకటరమణారెడ్డి (బీజేపీ), ఎల్లారెడ్డిలో మదన్‌మోహన్‌రావు (కాంగ్రెస్), జాజాల సురేందర్(బీఆర్ఎస్), వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి(బీజేపీ), జుక్కల్‌లో తోట లక్ష్మీకాంతరావు (కాంగ్రెస్),హన్మంత్‌షిండే (బీఆర్ఎస్), అరుణతార (బీజేపీ), బాన్సువాడలో పోచారం శ్రీనివాస్‌రెడ్డి (బీఆర్ఎస్), ఏనుగు రవీందర్‌రెడ్డి (కాంగ్రెస్), యెండల లక్ష్మీనారాయణ (బీజేపీ)లతో పాటు, ఇండిపెండెంట్లు బరిలో ఉన్నారు. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత ఎవరు బరిలో ఉంటారో తెలుస్తుంది. ఆయా చోట్ల ప్రధాన పార్టీల్లో అసంతృప్తిగా ఉన్న లీడర్లతో క్యాండిడేట్లు చర్చలు జరుపుతున్నారు. ఎల్లారెడ్డి టికెట్ మదన్ మోహన్‌రావుకు కేటాయించగా వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి వర్గం నారాజ్‌గా ఉంది. వీరితో మదన్ మోహన్‌రావు చర్చలు జరిపారు. కొందరు లీడర్లు, కార్యకర్తల ఇండ్లకు వెళ్లి మద్దతు ఇవ్వాలని కోరి, ప్రచారానికి వచ్చేలా చేస్తున్నారు. బీఆర్ఎస్‌అభ్యర్థి జాజాల సురేందర్ కూడా పలువురు లీడర్లతో మాట్లాడి వీరిని చురుకుగా పాల్గొనేలా చేశారు. బీజేపీ తరపున పోటీలో ఉన్న సుభాష్‌రెడ్డి కూడా పలువురిని కలిసి మద్దతు కూడగడుతున్నారు. జుక్కల్‌లో కాంగ్రెస్ టికెట్ కోసం మాజీ ఎమ్మెల్యే గంగారాం, ఎన్‌ఆర్‌ఐ తోట లక్ష్మీకాంత్ రావు ఆశించగా చివరకు అధిష్టానం లక్ష్మీకాంతారావు వైపు మొగ్గు చూపింది. గంగారం బరిలో ఉంటానని ప్రకటించిన నేపథ్యంలో లక్ష్మీకాంత్ రావు గంగారం వర్గంతో చర్చలు జరిపి మద్దతు కోరుతున్నారు. ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి బాన్సువాడ టికెట్ దక్కించుకోగా, టికెట్ ఆశించిన బంగపడ్డ కాసుల బాల్ రాజు అసంతృప్తితో ఉన్నారు. ఆమరణ దీక్షకు దిగడంతో పాటు, పురుగుల మందు తాగి సూసైడ్ అటెంప్ట్ చేశారు. ఈయనతో పార్టీ సీనియర్ లీడర్లు సంప్రదింపులు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆయా నియోజకవర్గాల్లోని ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ ప్రచారాన్ని మమ్మరం చేశారు. కామారెడ్డి, బాన్సువాడ, జుక్కల్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల తరపున నిర్వహించిన బహిరంగ సభల్లో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ నెల15న ఆయన ఎల్లారెడ్డికి రానున్నారు. కామారెడ్డిలో నామినేషన్ వేసిన తర్వాత శుక్రవారం రేవంత్ రెడ్డి బహిరంగ సభ నిర్వహించారు. ఆయన తరపున ఆ పార్టీ లీడర్లు గ్రామాల్లో ప్రచారం చేయనున్నారు. ఎల్లారెడ్డిలో ఇప్పటికే ఆ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్‌రావు గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారు. జుక్కల్‌లో తోట లక్ష్మీకాంతారావు తన ప్రచారాన్ని స్పీడప్? చేశారు. బాన్సువాడలో ఏనుగు రవీందర్?రెడ్డి ఆయా మండలాల్లోని కాంగ్రెస్ లీడర్లు, కార్యకర్తలతో మీటింగ్‌లు నిర్వహించి మద్దతు కోరారు. కామారెడ్డిలో బీజేపీ అభ్యర్థి వెంకటరమణారెడ్డి కొన్ని నెలలుగా గ్రామాల్లో తిరుగుతున్నారు. ఇటీవల కిషన్‌రెడ్డి ఇక్కడికి వచ్చి కార్యకర్తల్లో జోష్‌నింపారు. జుక్కల్‌లో అరుణతార చాలా రోజులుగా నుంచి గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారు. ఎల్లారెడ్డి టికెట్ దక్కించు కున్న వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి ప్రచారాన్ని షురూ చేశారు. బాన్సువాడలో యెండల లక్ష్మీనారాయణ మండలాలు, గ్రామాల వారిగా లీడర్లు, కార్యకర్తలతో మీటింగ్‌లు ఏర్పాటు చేశారు. క్షేత్ర స్థాయిలో ప్రచారానికి సిద్ధమయ్యారు. మొత్తంగా కెసిఆర్, రేవంత్‌లు పోటీలో ఉండడంతో ఉమ్మడి జిల్లాలో ప్రచార హోరు పెరిగింది. దీని ప్రభావం కూడా ఆయా నియోజకవర్గాలపై పడనుంది.ఇకపోతే కామారెడ్డిలో రేవంత్ రాకతో షబ్బీర్ అలీ నిజామాబాద్ అర్బన్‌కు మారారు. ఆయనకూడా ప్రశ్నలు సంధిస్తూ ముందుకు సాగుతున్నారు. ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తానని సీఎం కేసీఆర్ మోసం చేశారని అభ్యర్థి షబ్బీర్ అలీ విమర్శించారు. గతంలో కాంగ్రెస్ గవర్నమెంట్ ఇచ్చిన 4 శాతం రిజర్వేషన్‌తో ఇప్పుడిప్పుడే డాక్టర్లు, ఇంజినీర్లుగా ముస్లిం యువకులు బయటకు వస్తున్నారన్నారు. ఆ రిజర్వేషన్‌లోనూ ఒక శాతం కోతపెట్టి బీఆర్ఎస్ సర్కారు అన్యాయం చేస్తోందన్నారు. మైనార్టీబంధులో 30 శాతం కమిషన్ తీసుకుంటున్న మంత్రి కేటీఆర్‌కు ముస్లిం డిక్లరేషన్‌పై మాట్లాడే హక్కులేదన్నారు.తమ హయాంలో రేషన్ దుకాణాల్లో తొమ్మిది రకాల వంట సామాన్లు ఇచ్చేవాళ్లమని, ఇప్పుడు బియ్యం తప్ప ఏమీ ఇవ్వడం లేదన్నారు. ఈ సారి కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని, ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. నిరుద్యోగ యువత ఇంటింటికి వెళ్లి అధికార పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. డబ్బుతో గెలువాలనుకుంటున్న లీడర్లకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

prajamantalau daily pages (14-11)f_times of varha main (13-2).qxd 11/14/2023 1:07 AM Page 4



## విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

### భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ : ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి నవంబర్13 (ప్రజామంటలు) :** పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సాధ్యమైనంతవరకు స్టేషన్ స్థాయిలోనే న్యాయం జరిగేలా పనిచేయాలని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి డిఎస్పీ ఏ. రాములు, ఎస్సై స్వప్న కుమారిని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో కేసులకు సంబంధించిన ఫైళ్లను, పలు రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదిదారుల సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించాలని, ప్రజలకు న్యాయం చేసేలా కృషి చేయాలని సూచించారు. పోలీసు సిబ్బందికి తమ పరిధిలోని ప్రతి గ్రామం గురించి అవగాహన కల్గివుండాలని, ప్రజలతో మమేకమై, మరింత చేరువ కావాలని తెలిపారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని పోలీసు అధికారులకు సిబ్బందికి సూచించారు. స్టేషన్ పరిసరాలను, శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క విధి విధానాల గురించి సూచించే 5 ఎస్ విధానం ను పిఎస్ లో అమలు చేయాలని సూచించారు. అలాగే ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో ఉన్న పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ఎలక్షన్లకు సంబంధించి తగు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో ఎన్నికల నియమావళిని నిష్ప క్షపా తంగా, పారదర్శకంగా పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి ఏ రాములు. ఎస్ఐ స్వప్నకుమారి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొని రావాలి

### అదనపు కలెక్టర్ అర్.వెంకటేశ్వర్లు



**జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 13 (ప్రజామంటలు)** :రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని వరి కోనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా లోని రేగొండ మండలం రూపురెడ్డిపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారుఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు పండించిన పంటను కోనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా వ్యాప్తంగా 168 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందనీ అవసరం మేరకు మరిన్ని సెంటర్లను ఓపెన్ చేయుటకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.రైతులు ఎఫ్ ఏ క్యూ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని 17 శాతం తేమ ఉండేలా చూసుకోవాలని తాలు రాళ్ళు,మట్టి గుల్లలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఏ.గ్రేడ్ ధాన్యానికి 2203 రూపాయలుబి.గ్రేడ్ ధాన్యానికి 2183 రూపాయలు ధర ప్రభుత్వం నిర్ణయించిందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.రైతులు ధాన్యాన్ని తీసుకు వచ్చేటప్పుడు వారి వెంట పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ కార్డు తప్పనిసరి తీసుకు రావాలని అన్నారు.వరి ధాన్యం కొనుగోలు లో సెంటర్ నిర్వాహకులు ఎలాంటి అవకతవకలు పాల్పడిన వారి పై తగు కటిన చర్యలు తీసుకుం టామని తెలిపారు.

# తెలంగాణలో ప్రతి ఆడబిడ్డ ప్రయాణం ఆర్టీసీలో ఉచితం

### కాంగ్రెస్ లక్ష్యం



సైదాపూర్ మండల్ (ప్రజా మంటలు నవంబర్ 13) : హుస్నాబాద్ లో "పొన్నం" దే గెలుపు కొరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తుల సంపత్ ఆధ్వర్యంలో సైదాపూర్ మండలం గ్రామాల్లో గొల్లగూడెం గ్రామంలో నాయకుల పర్యటన, సైదాపూర్ హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరధిలోని సైదాపూర్ మండలోని గొల్లగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల సంపత్,చల్లూరి సదానందం లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గెలుపు కోసం హస్తం గుర్తుకు ఓటు వేయాలని గొల్లాగుడెంలో ఓటు అభ్యర్థించడం జరిగింది ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల సంపత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాటకు కట్టుబడి ఉంటుందని సామాన్య ప్రజలకు ఐదువందల రూపాయలకే గ్యాస్ సిలండర్ తో పాటు రాష్ట్రంలోని ప్రతి మహిళ తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ బస్సులో ప్రయాణించవచ్చని వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటువేసి పొన్నం ప్రభాకర్‌ను గెలిపించాలని కోరారు. ప్రజల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన స్పందన లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టబోయే సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని ప్రతి ఇంటికి అందేలా చేస్తుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అయిన అన్నారు హుస్నాబాద్ నియెజకవర్గంలో ఈసారి తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంటులో పోరాడిన నాయకులు పొన్నం ప్రభాకర్ అని అందువల్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ చేతి గుర్తుకు ఓటేసి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలను కొరారు ప్రజలు కూడా పొన్నం ప్రభాకర్ గెలుపునే కోరుకుంటున్నారని తప్పకుండా హుస్నాబాద్ నియెజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ను గెలిపించాలని ప్రజలను కొరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి మండల కొమురయ్య,బత్తుల ప్రేమ్,వేముల సునీల్, బొంతల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో 18మంది నామినేషన్లూ సక్రమమే

### (రామ కిష్టయ్య సంగన భట్ల)



**ధర్మపురి నవంబర్ 13 (ప్రజామంటలు) :** ధర్మపురి ఎస్సీ రిజర్వుడు శాసనసభా స్థానానికి సమర్పించిన నామినేషన్లన్నీ సక్రమంగానే ఉన్నాయని, పరిశీలనానంతరం ప్రకటించారు. ఎన్నికల షెడ్యూలును అనుసరించి, సోమ వారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి, జగిత్యాల అడిషనల్ కలెక్టర్ దివాకర ఆధ్వర్యంలో, సమర్పిత నామినేషన్ల పరిశీలనా కార్యక్రమాన్ని నిర్వహించారు. నామినేషన్ పత్రాలు సమర్పించిన అభ్యర్థులు, లేదా ప్రతిపాదకులైన ప్రతినిధుల సమక్షంలో 10వ తేదీ వరకు దాఖ లైన నామినేషన్ పత్రాలను పరిశీలించారు. కార్యక్రమం ముగిసిన పిదప ఎన్నికల రిటర్నింగ్ అధికారి జగిత్యాల అడిషనల్ కలెక్టర్ దివాకర మీడియా ప్రతినిధులకు అన్ని నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు వివరించారు. ఈనెల 3 నుండి 10వరకు మొత్తం 18మంది అభ్యర్థులు 37 సెట్లను సమర్పించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ ( బారత రాష్ట్ర సమితి), అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (కాంగ్రెస్ పార్టీ), సోగాల కుమార్ (బారతీయ జనతా పార్టీ ), నక్క విజయ్ (బహుజన్ సమాజ్ పార్టీ), దూడ మహిపాల్ (స్వతంత్ర అభ్యర్థి), మెడపట్ల దుబ్బయ్య ( స్వతంత్ర అభ్యర్థి), భూతక్కూరి కాంత (ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ ), దూడ తిరుపతి (ధర్మ సమాజ్ పార్టీ), తీగల శేఖర్ ( స్వతంత్ర అభ్యర్థి), మోతే నరేష్ (గణ సురక్ష పార్టీ), జాడి ప్రేమ్ సాగర్ (అల్ ఇండియా మహిళా ఏంపవర్మేంట్ పార్టీ), దేవి అంజలి (యుగ తులసి), అనంతుల లక్ష్మన్ (అలయన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ), కుంటాల నర్సయ్య (స్వతంత్ర అభ్యర్థి), మేకల అక్షయ్ కుమార్ (స్వతంత్ర అభ్యర్థి), రాయిల్ల రవి కుమార్ (స్వతంత్ర అభ్యర్థి), శేర్ల మహేందర్ (స్వతంత్ర అభ్యర్థి), ముదుగం రాజలింగు (స్వతంత్ర అభ్యర్థి) నామినేషన్లు దాఖలు చేశారు. 18 మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు ప్రకటించారు. సిఐ రమణ మూర్తి, ఎస్ఆ ఐ దత్తాత్రి ఆధ్వర్యంలో నామినేషన్ల కేంద్రమైన తహశీల్దార్ కార్యాలయం వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. రిటర్నింగ్ అధికారి దివాకరకు ధర్మపురి, వెల్గటూరు, ఎండపెల్లి, బుగ్గారం పెగడపల్లి, ధర్మారం, గొల్లపెల్లిల తహశీల్దార్లు సహాయకులుగా సహకరించారు.

## బీజేపీ అభ్యర్థి మేకల సారంగపాణికి నిరసన సెగ



**సికింద్రాబాద్ నవంబర్ 13 (ప్రజామంటలు)** : సికింద్రాబాద్ భారతీయ జనతా పార్టీ అభ్యర్తి మేకల సారంగపాణికి ఎన్నికల ప్రచారంలో మహిళల నుంచి నిరసన సెగ తగిలింది. వివరాలు ఇవి. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సికింద్రాబాద్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్తి మేకల సారంగపాణి స్థానిక నాయకులతో కలసి నియోజకవర్గంలోని తార్నాక డివిజన్ లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో ఓ బస్తీకి వెళ్ళిన సారంగపాణికి అక్కడున్న మహిళల నుంచి ప్రతిఘటన ఎదురైంది. ఇన్నాళ్ళు బీజేపీ లో తమకు ఏం చేశారని, ఎన్నికల ముందు వచ్చి ఓట్లు అడిగితే సరిపోతుందా...? అంటూ మహిళలు ఆయన్ని నిలదీశారు. దాంతో బిత్తరపోయిన మేకల సారంగపాణి తేరుకొని, సముదాయించబోయారు. కార్యకర్తలు కూడ జోక్యం చేసుకున్నప్పటికీ మహిళలు శాంతించకుండా వీరి ప్రచారాన్ని అడ్డుకున్నారు. సాదారణ రోజుల్లో ముఖం చూపని వారు ఇప్పుడు ఎన్నికలు రాగానే తాము గొప్పనాయకులమని చెప్పుకుంటూ ఓట్లు అడిగితే ఇక్కడ వేసే వారు ఎవరు లేరని మహిళలు ఆగ్రహించారు. దాంతో చేసేదేమి లేక అభ్యర్తితో పాటు కార్యకర్తలు అక్కడ నుంచి వెళ్ళిపోయారు.

# మల్యాల, కొడిమ్యాల పరిసర పోలింగ్ కేంద్రాలు

### జిల్లా పోలీస్ అబ్జర్వర్ పరిశీలన



**జగిత్యాల నవంబర్ 13 (ప్రజా మంటలు) :** లిఅసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మల్యాల,కోడిమ్యాల పోలీస్ స్టేషన్ లో ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించడాని కి వచ్చిన కరీంనగర్ జిల్లా పోలీస్ అబ్జర్వర్ సతీష్ గణేష్ అడిషనల్ డీజీపీ ని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం తెలిపి పుష్పగుచ్ఛం అందించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఈ సందర్భంగా జిల్లా ఎస్పి చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాటు, బార్డర్ చెక్ పోస్ట్ లలో వాహనాల తనిఖీలు, అక్రమంగా రవాణా చేస్తున్న నగదు, విలువైన వస్తువులు, మద్యం మొదలగు వాటి స్వాధీనం, సమస్యాత్మక ప్రాంతాల్లో తీసుకుంటున్న చర్యల గురించి, పాత నేరస్తులను, ఎన్నికల సమయంలో గొడవలను సృష్టించిన వారిని మరియు శాంతి భద్రతలకు విగాదం కలిగిస్తారు అనే అనుమానం ఉన్న వ్యక్తులని గుర్తించి ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా బైండోవర్ చేయడం జరిగిందని ఎస్పీ పోలీస్ అబ్జర్వర్ కి వివరించారు. పారదర్శక ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు ఉన్న, ఎన్నికలకు సంబంధించిన ఉల్లంఘనలు ఏమైనా ఉన్నట్లైతే తమకి దృష్టికి తీసుకోని రావాలని పోలీస్ అబ్జర్వర్ ప్రజలకు సూచించారు. సమావేశం లో డిఎస్పి వెంకటస్వామి, మల్యాల సి.ఐ కోటేశ్వర రావు, ఎస్సై లు అశోక్ వెంకట్రావు పాల్గొన్నారు.

## బీఎస్పీ లో భారీగా చేరికల



**భూపాలపల్లి ప్రతినిధి నవంబర్13 (ప్రజామంటలు) :** మంథని నియోజకవర్గం లోని ఆయా మండలాల్లో పలు పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు బహుజనులు భారీగా బీఎస్పీ లోకి చేరుతున్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ఆధ్వర్యంలో ఈ చేరికలు సాగుతున్నాయి. సోమవారం కాటారం మండలం గంగారాం గ్రామ యూత్ సభ్యులు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ ప్రోత్సహంతో పార్టీలో చేరారు. మంథని నియోజకవర్గంలో బహుజన ఐక్యతతో, నియోజకవర్గంలో అక్రమాలకు అడ్డాగా మారి వారి స్వలాభం కోసం రాజకీయం చేస్తున్న ఇద్దరి నాయకులను నియోజకవర్గం నుండి తరిమి కొట్టడమే లక్ష్యంగా, మంథని నియోజకవర్గంలో నిరుద్యోగం లేకుండా మార్పు చేసుకోడానికి మేము సైతం అంటూ దాదాపు 30 మంది యువకులు ఈ రోజు బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా నారాయణ రెడ్డి గారు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మహేష్, వినోద్, శ్రీకాంత్, రాము, రాజకుమార్, తిరుపతి, దేవేందర్, కిరణ్ రాజ, రాము, శంకర్, రాజయ్య, శశి, సంపత్, బన్నీ, వినయ్, రాజ సమ్మయ్య, చంద్రయ్య, శివ, నారాయణ యూత్ సభ్యులు ఉన్నారు

## దీపావళి సంబరాల్లో అపశ్రుతి..

### భార్యను కాపాడబోయి భర్త మృతి..



**హైదరాబాద్ నవంబర్ 13 (ప్రజామంటలు)** : దీపావళి సంబరాల్లో అపశృతి చోటు చేసుకుంది. మల్కాజ్‌గిరిలో టపాసులు కాలుస్తుండగ దంపతులు మంటల్లో చిక్కుకున్నారు. భార్య చీరకు నిప్పంటుకోవడంతో ఆమెను కాపాడేందుకు ప్రయత్నించిన భర్త ప్రమాదవశాత్తు మంటల్లో చిక్కుకొని మృతి చెందారు. భార్యకు తీవ్రగాయాలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు ఆమెను ఆస్పత్రికి తరలించారు.. మల్కాజ్‌గిరి ప్రేమ్ విజయనగర్ కాలనీ వెంకటేశ్వర అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న రాఘవరావు (82) అతని సతీమణి రాఘవమ్మ (79) దీపాలు వెలిగిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు భార్య చీరకు నిప్పంటుకుంది. ప్రమాదం నుంచి భార్యను కాపాడేందుకు ప్రయత్నించిన భర్త మంటల్లో చిక్కుకుపోయి మృతి చెందారు. భార్యకు 80 శాతం గాయాలు కావడంతో చికిత్స కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

## ఒడితల గెలుపు కోసం గడప గడప ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు



**సైదాపూర్ నవంబర్ 13 (ప్రజా మంటలు)** : సైదాపూర్ మండలం రాములపల్లి గ్రామంలో రోజున బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగినది ప్రచారంలో భాగంగా సతీష్ కుమార్ చేసిన అభివృద్ధి పనులు మరియు రాములపల్లి గ్రామానికి చేసిన అభివృద్ధి పనులు మరియు టెంపుల్ కు తన సొంత నిధులతో సహాయం అందించిన ప్రదాత అని తెలియజేస్తూ కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆసరా పెన్షన్స్ రైతుబంధు ,రైతు ఇన్సూరెన్స్, కళ్యాణ లక్ష్మి కెసిఆర్ కిట్టు ,రుణమాఫీ, దళిత బంధు ,బీసీ బందు, గృహలక్ష్మి ,సీఎం రిలీఫ్ పండు ,తదితర విషయాలు చెప్పుకుంటూ %దీ=ా% పార్టీ తరపున ప్రతి గడప లబ్ధి పొందిందని లబ్ధి పొందని కుటుంబం అంటూ లేదు అని తెలియజేస్తూ గ్రామంలోని అందరూ సతీష్ కుమార్ ఓటు వేయాలని ప్రచారం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎర్రం నారాయణ, కందుల నారాయణ రెడ్డి, శీలం రాజు బవండ్ల రాములు, చింతకుంట్ల తిరుపతిరెడ్డి ఎర్రం మధుసూదన్ రెడ్డి కేతిరి మధుసూదన్ రెడ్డి సంధి గంగారెడ్డి ,కేతిరి అశోక్ రెడ్డి మారెళ్ళ తిరుపతిరెడ్డి గసిరెడ్డి సమ్మిరెడ్డి చింతకుంట్ల చంద్ర రెడ్డి బేతి రాజేందర్ మంచిగట్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ప్రచారంలో రాగిడి



**ఉప్పల్ నవంబర్ 13 (ప్రజామంటలు) :** ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్ స్ట్రీట్ నెంబర్ వన్, తీన్ నెంబర్ క్యాంప్ లో ఇంటింటికి ప్రచారంలో భాగంగా ఈరోజు తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి గారు, హబ్సిగూడ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి, సంజయ్ జైన్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేనిఫెస్టోని కరపత్ర రూపంలో పంపిణీ చేయడం జరిగింది, సీఎం కేసీఆర్ గారు ప్రవేశపెట్టిన పథకాలు తెరాస ప్రభుత్వం అధికారంలోకి రాగానే నెల రోజుల్లోనే అమలు పరుస్తారని అలాగే ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు తెలియజేసారు.

## ఓటమి భయంతోనే గండ్ర మా పై అసత్యపు ఆరోపణలు

### దిగజారుడు రాజకీయాలు మానుకో రమణారెడ్డి..

### ఈ ఎన్నికల్లో ప్రజలు నిన్ను ఇంటికి పంపడం ఖాయం..

### విలేకరుల సమావేశంలో గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి ప్రతినిధి నవంబర్13 (ప్రజామంటలు)** : ఈ ఎన్నికల్లో ఓడిపోతున్నాననే భయంతో గండ్ర వెంకటరమణారెడ్డి మాపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని, ఇలాంటి చిల్లర ఆరోపణలు మానుకోవాలని భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కటంగూరి రాం నరసింహా రెడ్డి, వైఎస్ఆర్టీపి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ ఇతర ముఖ్య నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో భూపాలపల్లిలో ఓటమి భయంతోనే గండ్ర వెంకటరమణారెడ్డి మాపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని, రిటైర్డ్ పోలీస్ అధికారుల కనుసన్నల్లో కొంత మంది మాజీ నక్సల్స్ ముఠాగా ఏర్పడి చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి మండలాల్లో కాంగ్రెస్ కు అనుకూలంగా పని చేస్తూ, బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేరాలంటూ, వారిని బెదిరించి నట్లు చేసిన ఆరోపణలు దొంగే, దొంగ.. దొంగ అన్నట్లుందని జోస్యం చెప్పారు. రమణారెడ్డి నీ దిగజారుడు రాజకీయా లు ఇక మానుకో అని ఘాటుగా హెచ్చ రించారు. భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలు నిన్ను నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు నిన్ను ఇంటికి పంపడం ఖాయమని అన్నారు. ఈ విషయమై జిల్లా ఎస్పీ కి, ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసినట్లు జీఎస్సార్ తెలిపారు.

prajamantalau daily pages (14-11)f_times of varha main (13-2).qxd 11/14/2023 1:07 AM Page 5



# అభివృద్ధి సంక్షేమమే బిఆర్ఎస్ ఎజెండా

### మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

### జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

### ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన 43వ వార్డు మైనార్టీ యువకులు..

**జగిత్యాల నవంబర్ 13 (ప్రజా మంటలు) :** అభివృద్ధి సంక్షేమమే బిఆర్ఎస్ ఎజెండా అని, సీఎం కెసిఆర్ మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం జగిత్యాల పట్టణంలోని 43 వ వార్డు లో సలావుద్దీన్ మున్న భాయ్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది యువకుల తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరగా, వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ గత పాలకులు జగిత్యాల పట్టణాన్ని అభివృద్ధి చేయలేకపోయారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ జగిత్యాలను జిల్లా కేంద్రం చేయడంతో పాటు, జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేశారని, జగిత్యాల అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయిస్తూ అభివృద్ధికి బాటలు వేశారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మైనార్టీల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని, గత తొమ్మిదేళ్లలో మైనార్టీల అభివృద్ధికి 12,000 కోట్లను ఖర్చుచేసినా ఘనత సీఎం కేసీఆర్ దన్నారు. జగిత్యాల పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు, టిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున యువత బిఆర్ఎస్ లో చేరడం సంతోషాదాయకమన్నారు. రానున్న ఎన్నికల్లో జగిత్యాల గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగురవేద్దామని, నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి జగిత్యాల ఎమ్మెల్యేగా మరోసారి ఆశీర్వదించాలని కోరారు.




ఈ కార్యక్రమంలో మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ ,43 వార్డ్ కౌన్సిలర్ ఫిర్దౌజ్ తరన్నుం- నదీమ్,మున్సిపల్ కో-ఆప్షన్ ఎంబెర్ రియాజ్ మామ, బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు వైస్ చైర్మన్ అసిఫ్, మాజీ వైస్ చైర్మన్ మోసిన్ భాయ్, అమీన్ భాయ్,రియాజ్ ఖాన్ , షకిర్, ఆదిల్ పటేల్,టౌన్ ఉప అధ్యక్షుడు తాజ్, ఈతేమాద్ ఉల్ హక్, నాహిద్, అన్సారీ, జమ్ము,సాజిద్, కలీం తలాష్, ముక్తార్, జాకిర్, జునైద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభాస్థలా ఏర్పాట్లు పరిశీలించిన... ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట నవంబర్ 13 (ప్రజామంటలు) :** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో తేది:17-11-2023 రోజున సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గ స్థాయి లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రచార సభకు సంభందించిన సభాస్థలం పరిశీలించిన హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు , వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి , కే డి సి సి వైస్ చైర్మన్ పింగిలి రమేష్ , బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్ మరియు కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో చర్చిలలో ప్రార్థనలు



**గోదావరిఖని నవంబర్ 13 (ప్రజా మంటలు) :** గొర్రె రమేష్ ను తెలంగాణ లేబర్ పార్టీ అభ్యర్థిగా రామగుండం నియోజకవర్గం నుండి గెలిపించాలని కోరుతూ ఈరోజు గోదావరిఖనిలోని వివిధ చర్చలలో ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. ఫైన్ లైన్ ఏరియా కృష్ణ నగర్ లోని కల్వరి గోస్పాల్ చర్చ్ , గ్రేస్ గోస్ పాల్ చర్చ్ ,బాపూజీ నగర్ లోని క్రీస్తు ఆలయ చర్చ్ ఎన్టీఆర్ నగర్ లోని ఆజాతే ఫుల్ గ్రేస్ ఫుల్ చర్చిలలో చర్చలలో ప్రార్థన నిర్వహించడం జరిగింది- కార్యక్రమంలో గొర్రె రమేష్ తో పాటు ఆయా చర్చిల పాస్టర్స్ భక్తులు గొర్రె రమేష్ శ్రీమతి గొర్రె లక్ష్మ సెలిగంటి ఓదెలు జక్కం కవిత పెండ్లి కుమారి గుండ్ల పోచం జి అఖిల్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## మేకల మండి స్మశాన వాటికలో అగ్నిప్రమాదం..

### పద్మారావునగర్ పోస్టాపీసు లో కూడా...



**సనత్ నగర్ నవంబర్ 13 (ప్రజామంటలు) :** దీపావళి వేళ మేకలమండి, పద్మారావునగర్ ప్రాంతాల్లో రెండు చోట్ల అగ్నిప్రమాదాలు చోటు చేసుకున్నాయి. బన్సీలాల్ పేట మేకల మండి శ్రీవాల్మీకి స్మశానవాటికలో దీపావళి సందర్భంగా సమాదుల వద్ద ప్రజలు పూజలు చేసే కార్యక్రమానికి ముందు జీహెచ్ఎమ్సీ సిబ్బంది స్మశానంలోని చెత్తను క్లీన్ చేసి, చెత్త కుప్పలను క్లియర్ చేయకుండా నిర్లక్ష్యంగా స్మశానంలోని ఓ మూలనా పడేశారు. దీపావళి క్రాకర్స్ ఆదివారం రాత్రి చెత్తకుప్పలపై పడి పెద్ద మంటలు లేవడంతో స్థానికులు భయప్రాంతుల య్యారు. మంటల దాటికి పోల్స్ కు ఉన్న ఇంటర్ నెట్ కేబుల్స్ అన్నీ కాలి పోయాయి. వెంటనే స్థానికులు , పోలీసుల సహాకారంతో నీళ్ళు పోసి మంటలను ఆర్పివేయగా, తిరిగి అర్ధరాత్రి మంటలు వచ్చాయని స్థానికులు తెలిపారు. స్థానికుల చొరవతో పెద్ద ప్రమాదమే తప్పినట్లయింది. పద్మారావునగర్ లోని పోస్టాపీస్ ఆవరణలో ఉన్న చెత్త కుప్పలపై క్రాకర్స్ పడి మంటలు వ్యాపించాయి. అదృష్టవశాత్తు మంటలు కేవలం చెత్త కుప్పలకే పరిమితమయ్యాయి. పోస్టాపీస్ సిబ్బంది నిర్లక్ష్యంగా చెత్త కుప్పలను పెట్టడంతో ప్రమాదం సంబవించిందని స్థానికులు తెలిపారు.

## రైతే రారాజు కావాలి

### చేన్నమనేని శ్రీనివాసరావు



**కోరుట్ల నవంబర్ 13 (ప్రజా మంటలు) :** కోరుట్ల నియోజకవర్గంలో చేన్నమనని శ్రీనివాసరావు కోరుట్ల సాంస్కృతిక ఉద్యమ సారథి సి ఎస్ ఆర్ ఫౌండేషన్ ద్వారా కోరుట్లకు పునర్వైభవం తీసుకురావాలనే ఆకాంక్షతో తన సొంత ఫౌండేషన్ ద్వారా తాను చేస్తున్న కార్యక్రమాలను నియోజకవర్గ ప్రజలు చూసి గల్ఫ్ కార్మికులు రైతులు తనను కోరగా. వారి కోరిక మేరకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని కోరగా కోరుట్ల నియోజకవర్గం బరిలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సందర్భంగా ప్రజలు తాను చేసిన సేవలు నియోజకవర్గంలోని ప్రజలు ప్రతి ఒక్కరికి ఆలోచన కలిగించేలా ఉన్నాయి. గల్ఫ్ కుటుంబాలకు ఆర్థిక సహాయం, మల్లన్న ఆలయ నిర్మాణానికి భూమి పూజ. బాలల దినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపిణీ. నియోజకవర్గంలోని 75 గ్రామాల్లో 75 రోజులు చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. చెరుకు ఫ్యాక్టరీ కోసం పెద్దమ్మ తల్లికి బోనాలు పెద్ద ఎత్తున. వలస కార్మికుల కోసం గల్ఫ్ జేఏసీ ఉద్యమం. గల్ఫ్ బతుకమ్మ. మోడల్ స్కూల్ గా పాల్గొన్న పాఠశాల.గౌడ సంఘాలకు ప్రోత్సాహం ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి అని ప్రజలు కొనియాడారు. చేన్నమనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ గడిచిన జీవితం నాకోసం మిగిలిన జీవితం జనం కోసం. వ్యాపారంలో మొదటి అడుగు ఓ చిన్న హోటల్ నుండి నుండి రెస్టారెంట్ వరకు నష్టాలతో మళ్ళీ కష్టాలు ఎన్నో అనుభవించి జీవనోపాధి కోసం హైదరాబాద్ కు పయనం కోళ్ల ఫారం లో సూపర్వైజర్ గా చేరి కలప వ్యాపారంతో మరో మెట్టు రియల్ ఎస్టేట్ తో స్థిరపడిన కుటుంబం నాది ఎలాంటి కష్టాలు ప్రజలకు రాకుండా పూర్తి సమయం సమాజసేవకే కోరుట్ల ప్రజలకే నా జీవితం అంకితం చేయాలని పార్టీలకు అతీతంగా చెరుకు ఫ్యాక్టరీ పునరుద్ధరణకు పోరాడుతా చెరుకు ఫ్యాక్టరీ ద్వారా ఎంతోమందికి జీవనోపాధి దొరుకుతుందని గల్ఫ్ బాధితుల గోడు తెలిసేలా. 2030 నాటికి నా కోరుట్ల నా కల మెట్కో మున్సిపల్ కార్పొరేషన్. చేయాలని అప్పుడే నా కోరుట్లకు పునర్వైభవం మళ్లీ కుల వృత్తులకు జవజీవం ఇదే నా.రైతన్న.గల్ఫ్ అన్నలకల రైతే రారాజు కావాలన్నది నా ఆశ ఆకాంక్ష అని తెలిపారు.

## బీజేపీ అభ్యర్థికి మద్దతు ప్రకటించిన టీడీపీ నేత కూన



**సనత్ నగర్, నవంబర్ 13 (ప్రజామంటలు) :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కూన వెంకటేశం గౌడ్ తన మద్దతును సనత్ నగర్ బీజేపీ అభ్యర్థి మర్రి శశిధర్ రెడ్డికి ప్రకటించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి శశిధర్ రెడ్డి బేగంపేట డివిజన్ లోని బ్రాహ్మణవాడి, వడ్డెర బస్తీ ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి ఓటర్లను కలుసుకున్నారు. బ్రాహ్మణవాడిలో నివసించే టీడీపీ రాష్ట్ర నేత కూన వెంకటేశం గౌడ్ ఇంటికి వెళ్ళి ఆయన్ని మర్రి శశిధర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి, మద్దతును కోరారు. అసలే మంత్రి తలసాని పై ఆగ్రహంగా ఉన్న కూన ఈసందర్భంగా మర్రి శశిధర్ రెడ్డి అభ్యర్థనను మన్నించి, తనతో పాటు టీడీపీ శ్రేణులంతా మర్రికి మద్దతు ఇస్తామని ప్రకటించారు. మర్రి గెలుపుకు సహకరిస్తామని హామినిచ్చారు.

## గడప గడపకు బిజెపి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో డా. బోగ శ్రావణి..




**జగిత్యాల నవంబర్ 13 (ప్రజా మంటలు) :** సోమవారం జగిత్యాల రూరల్ మండల పరిధిలోని నరసింగాపూర్, వంజరిపల్లి, వెల్దుర్తి, గొల్లపల్లి, గ్రామాలలో గడపగడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాల్సిందిగా జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డా. బోగ శ్రావణి ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి,నలువాల చిన్న గంగారం, బొడ్డు పెద్ద గంగారం, ఇంటినేని రమేష్, పూదరి శ్రీనివాస్, కర్ణ నరసింహారెడ్డి, కొక్కు గణేష్, గోస్కుల గంగాధర్, పులి ఎల్లయ్య, ఆరె సంతోష్,సిరికొండ తిరుపతి,నాగపూరి రాజేష్, మంగళరపు వంశీ,పాదం పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మాతృ సేవా సంస్కృతిలో బాలల దినోత్సవ వేడుకలు..



**కోరుట్ల నవంబర్ 13 (ప్రజా మంటలు) :** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ బృందం వారు వారి అధ్వర్యంలో కోరుట్ల మాతృ సేవా సంస్కృతి అవాసంలో ఆశ్రయం పొందుతున్న పిల్లలతో కలిసి బాలల దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్ లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదంతో ముందుకు వెళున్నాము. అవాసంలోని ప్రతి విద్యార్థి బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలి అని అన్నారు. ఈకార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కోట శివకుమార్ , కొంద్ర రాజ్ కుమార్, ఓటారికారి శ్రీనివాస్, నీలగిరి విజయలక్ష్మీ మరియు అవాసం ఫౌండర్ కట్కం రంజిత్ మరియు సిబ్బంది కిషోర్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాముల పల్లెలో డిపిఓ దేవరాజ్ విచారణ



**గొల్లపల్లి (ప్రజామంటలు) నవంబర్ 13:** మండలంలోని శ్రీ రాములపల్లె గ్రామంలో గ్రామానికి చెందిన కుడుకుల లావణ్య అనే మహిళ తన స్వంత పట్టా భూమిలో నూతనంగా చేపట్టనున్న ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ కు ఆరు నెలల క్రితం దరఖాస్తు చేసుకోగా ,అనుమతులు ఇవ్వకుండా మానసికంగా వేధిస్తున్నాడని బాధితురాలు కలెక్టరేట్ కు ఇచ్చిన ఫిర్యాదు పై డిపిఓ దేవరాజ్ జిపి కార్యాలయంలో సోమవారం విచారణ జరిపారు. ఈ సందర్భంగా తన నిర్మాణానికి సంబంధించిన డాక్యుమెంట్లు, ఇంటి నిర్మాణం మ్యాప్, లీగల్ గా ఉన్న అన్ని డాక్యుమెంట్లను కార్యదర్శికి గ్రామపంచాయతీ అనుమతి కోసం ఆరునెలల క్రితం సమర్పించానని అయితే అప్పటినుంచి తనకు అనుమతులు ఇవ్వకుండా తీవ్ర నిర్లక్ష్యం చేయడంతో పాటు మానసికంగా వేధిస్తున్నాడని, తన భర్త ఉపాధి నిమిత్తం విదేశాల్లో ఉండగా మహిళలని చూడకుండా నిత్యం జిపి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నాడని డిపిఓ ఎదుట తన గోడును వెల్లబోసుకుంది. అలాగే, చాలన్ కోసమని రూ.16,000 తీసుకున్నాడని దానికి సంబంధించిన ఎలాంటి రసీదు ఇవ్వలేదని జిపి అనుమతి సైతం ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బాధితురాలు డిపిఓ కు ఫిర్యాదు చేసింది. పలుమార్లు ఫలానా లీడర్ తోని చెప్పించు నీకు వెంటనే అనుమతి వస్తుందని, లేదంటే అనుమతి రావడం కష్టమని కార్యదర్శి తనను బ్లాక్ మెయిల్ చేశాడని డిపిఓ తో మొరపెట్టుకుంది. కార్యదర్శి అనుమతులు ఇవ్వడంలో తీవ్ర జాప్యం చేయడంతో మానసిక ఒత్తిడికి లోనై తను అనారోగ్యం బారిన పడి ఆసుపత్రి పాలైన సందర్భం ఉందని డిపీవో ఎదుట కన్నీళ్ల పర్యంతమైంది. తనకు తగు న్యాయం చేయాలని కార్యదర్శి పై శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిపిఓకు విజ్ఞప్తి చేసింది. బాధితురాలు వాంగ్మూలంను రికార్డ్ చేసుకున్న డిపిఓ దీనిపై నివేదికను తయారుచేసి కలెక్టరేట్ కు సమర్పిస్తానని బాధితురాలికి న్యాయం జరిగేలా చూస్తామని డిపిఓ దేవరాజ్ తెలిపారు . ఏంపిఓ సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

## 15, 16 తేదీల్లో ఎస్.పీ కాలేజీలో ఉచిత వైద్య శిభిరం

**సికింద్రాబాద్, నవంబర్ 13 ( ప్రజామంటలు) :** రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 15, 16 తేదీల్లో పద్మారావునగర్ లోని సర్దార్ పటేల్ కాలేజీ ఆవరణలో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు రోటరీక్లబ్ ప్రతినిధులు నీరజ రామారావు, డాక్టర్ అనిత పాటిబండ్ల, సవిదా నాయుడు, దుర్గా ప్రసాద్ మాదాసు లు తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ హెల్త్ క్యాంపులో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, కంటి పరీక్షలు, హెల్త్ చెకప్, డెంటల్ చెకప్ లు ఉచితంగా చేస్తామన్నారు. ఎం.ఎన్.జే ఆసుపత్రి, సర్దార్ పటేల్ కాలేజీ సహాకారంతో నిర్వహించే రోటరీ క్లబ్ ఆఫ్ బంజార మెగాహెల్త్ క్యాంపును ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.



జగిత్యాల జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ వీధి హరిహరాలయంలో శనివారం హనుమాన్ చాలీసా పారాయణం అనంతరం మహిళలు హరిహరాలయంలో దీపావళి పండుగను పురస్కరించుకొని దీపాలు వెలిగించి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు.

## తమిళనాడులో గ్రామాల్లో చిరుత హల్చల్

### ఓ ఇంట్లో దూరిన చిరుత.. పట్టుకునే క్రమంలో ఫైర్ సిబ్బందిపై దాడి

**కున్నూర్,నవంబర్13:** తమిళనాడు నీలగిరి జిల్లా కున్నూర్ -టీ ఎస్టేట్ పరిధిలోని గ్రామాల్లో చిరుత హల్చల్ చేస్తుంది. ఓ ఇంట్లో దూరిన చిరుతను పట్టుకునే క్రమంలో ఫైర్ సిబ్బందిపై దాడి చేసింది. చిరుత దాడిలో ముగ్గురు ఫైర్ సిబ్బంది సహా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స కల్పిస్తున్నారు. చిరుతని పట్టుకునేందుకు ఫైర్ సిబ్బంది ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. సీసీ కెమెరాల్లో చిరుత కదలికలను గుర్తించారు. చిరుతను బంధించే వరకు అటవీ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు అధికారులు. చిరుత దాడితో కున్నూర్ పరిసర ప్రాంతాల గిరిజనులు భయాందోళన చెందుతున్నారు.దీపావళి పండుగ సందర్భంగా గ్రామాల్లో బాణసంచాలు పేల్చడంతో చిరుత భయంతో ఇళ్లలోకి చొరబడినట్లు భావిస్తున్నారు.

## సికింద్రాబాద్ బీజేపీకి బిగ్ షాక్


### సీనియర్ నేత బండపల్లి సతీష్ రాజీనామా



**సికింద్రాబాద్, నవంబర్ 13 (ప్రజామంటలు) :** ఎన్నికల వేళ సికింద్రాబాద్ బీజేపీకి భారీ షాక్ తగిలింది. సీనియర్ నేత, రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు బండపల్లి సతీష్ సోమవారం పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు పార్టీ స్టేట్ ప్రెసిడెంట్ కిషన్ రెడ్డికి తన రాజీనామా లేఖను పంపారు. ఈసందర్భంగా రాజీనామా లేఖలో కారాణాలతో పాటు బీజేపీపై పలు ఆరోపణలు చేశారు. బీజేపీ నాయకత్వ వ్యవహార శైలిపై అసంతృప్తితో రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. దశాబ్దాల తరబడిగా పార్టీలో ఉండి, అనేక సేవా కార్యక్రమాలను చేసిన తనకు సికింద్రాబాద్ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుండా , ఒక కార్పొరేటర్ గా కూడ గెలవలేని , అసమర్థత నాయకుడికి టికెట్ ఇవ్వడం పట్ల ఆయన మనస్థాపం చెందారు. తన అనుచరులతో సమావేశమైన సతీష్ అనంతరం తన నిర్ణయాన్ని మీడియాకు వివరించారు. పార్టీ జరిపిన సర్వేలన్నీ తనకు అనుకూలంగా ఉన్నప్పటికీ, ప్రజలు తనను గుర్తించినప్పటికీ, పార్టీ మాత్రం గుర్తించకపోవడం బాధాకరమన్నారు. రెండు రోజుల్లో భవిష్యత్ ప్రణాళిక ప్రకటిస్తానని పేర్కొన్నారు. ప్రస్తుతం బండపల్లి సతీష్ ఏ పార్టీవైపు వెళ్ళారనేది ఆసక్తికరంగా మారింది. బండపల్లి సతీష్ రాజీనామా వ్యవహారం ఎన్నికల్లో బీజేపీ పై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

## 18 రోజులు కష్ట పడండి, 1800 రోజులు మీకోసం కష్ట పడి అభివృద్ధి చేస్తా

### ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కుమార్.



**జగిత్యాల నవంబర్ 13 (ప్రజా మంటలు) :** జగిత్యాల పట్టణ 6వ వార్డు గోవిందపల్లికి చెందిన బిఆర్ఎస్ యూత్ నాయకులు అక్షయ్,వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో 100 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరగా గోవిందపల్లిలో వారికి కండువా వేసి ఆహ్వానించిన శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. వెంట కౌన్సిలర్ కొలగాని ప్రేమలత సత్యం, నాయకులు కొలగాని లచ్చన్న, ప్రతాప్,రాజ శేఖర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 17న తెలంగాణలో అమిత్ షా పర్యటన

### 25, 26, 27తేదీలలో మోడీ పర్యటన

### పూర్తిస్థాయిలో ప్రచారంపై దృష్టి పెట్టిన బీజేపీ

### 17న మేనిఫెస్టో విడుదలచేసే అవకాశం



**హైదరాబాద్,నవంబర్13:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో భారతీయ జనతా పార్టీ స్పీడు పెంచింది. పక్కా వ్యూహాలతో బీజేపీ పూర్తిస్థాయిలో ప్రచారంపై దృష్టి పెట్టింది. ఇక నుంచి ముఖ్య నాయకులను రంగంలోకి దించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తుంది. ఎన్నికల షెడ్యూల్ విడుదల నాటి నుంచి ప్రధాని మోడీ సహా.. అమత్ షా, పలువురు కీలక నేతలు తెలంగాణలో పర్యటించారు. అయితే, ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో కీలక నేతలతో ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించాలని బీజేపీ యోచిస్తోంది. దీనిలో భాగంగా ఈ నెల చివరి వారంలో ప్రధాని మోడీ వరస పర్యటనలు ఉన్నాయి. 25, 26,27 తేదీలలో మోడీ తెలంగాణలో పర్యటించనున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా టూర్ కి సంబంధించి కూడా ఇప్పటికే షెడ్యూల్ ఖరారు అయినట్టుగా తెలుస్తుంది. ఈనెల 17న అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. ఒకే రోజు నాలుగు సభలకు బిజెపి ప్లాన్ చేస్తున్నట్టుగా తెలుస్తోంది. నల్గొండ, వరంగల్, గద్వాల్, రాజేంద్రనగర్ లో పబ్లిక్ మీటింగ్స్ ఉండనున్నాయి. ఇప్పటికే పలు రాష్ట్రాలకు సంబంధించిన బీజేపీ నేతలు 119నియోజకవర్గాల్లో పాగా వేసి ఎన్నికలు పూర్తి అయ్యేవరకు గ్రౌండ్ లెవెల్‌లో పనిచేస్తున్నారు. అయితే, బీజేపీ మేనిఫెస్టోకి సంబంధించి కూడా కూడా క్లారిటీ వచ్చింది. అమిత్ షా పర్యటన 17న ఉన్న నేపథ్యంలో ఆ రోజే మేనిఫెస్టోని రిలీజ్ చేయాలని బీజేపీ భావిస్తోంది. ఇక మేనిఫెస్టో విషయానికి వస్తే సెంటిమెంటును రగిలించే విధంగా కొన్ని ప్రాంతాల పేర్ల మార్పుతో పాటు పలు కీలకమైన అంశాలను పొందుపరిచే అవకాశం కనిపిస్తుంది. వైద్య, విద్య ఉచితంగా అమలు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టే అవకాశం ఉంది. ఇక జాబ్ క్యాలెండర్ ఉపాధి అవకాశాలపైన కూడా ప్రకటన చేయాలని బీజేపీ భావిస్తోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు భిన్నంగా మేనిఫెస్టోను రూపొందించి.. ప్రజలను ఆకట్టుకునేందుకు బీజేపీ ప్రణాళికతో ముందుకెళ్తోంది.

## వైఎస్సార్‌టీపీని విలీనం చేసేందుకు వచ్చిన నాయకులకు స్వాగతం

### రాష్ట్రమంత్రి హరీశ్ రావు

**హైదరాబాద్,నవంబర్13 :** తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. తెలంగాణ ఎన్నికల పోటీ నుంచి టీడీపీ, వైఎస్సార్‌టీపీ తప్పుకున్నాయి. చంద్రబాబు తెలంగాణ ఎన్నికల్లో పోటీ వద్దని చెప్పడంతో కాసాని జ్ఞానేశ్వర్ తీవ్ర అసంతృప్తికి లోనై ఆ తర్వాత బీఆర్ఎస్‌లోకి అనుచరులతో చేరిన విషయం తెలిసిందే. ఇప్పుడు వైఎస్సార్టీపీ వంతు అనిపిస్తోంది. వైఎస్సార్టీపీ నుంచి పలు నేతలు, అన్ని జిల్లాల కోఆర్డినేటర్లు, కార్యకర్తలు, గట్టు రాంచదర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికి గులాబీ కండువాలు కప్పి రాష్ట్రమంత్రి హరీశ్ రావు స్వాగతం పలికారు. వైఎస్సార్టీపీ పార్టీని బీఆర్ఎస్ పార్టీలో విలీనం చేయడానికి వచ్చిన నాయకులు, కార్యకర్తలకు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు స్వాగతం తెలిపారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో బీఆర్ఎస్‌లో వైఎస్సార్టీపీ విలీనం అయినట్టుగానే కథనాలు వస్తుండడం గమనార్హం. తెలంగాణలో పోటీ చేద్దామని ప్రతిపాదించి కాంగ్రెస్ కోసం వెనక్కి తగ్గటంపైన షర్మిల నిర్ణయంతో పార్టీ నేతలు విభేదించారు. ఈ నేపథ్యంలో చాలా మంది వైఎస్సార్టీపీ నేతలు పార్టీని వీడారు. ఆ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి హరీష్‌రావు సమక్షంలో గట్టు రాంచందర్ రావు ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, అన్ని జిల్లా కోఆర్డినేటర్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున గులాబా పార్టీ కండువా కప్పుకున్నారు. వీరి చేరిక సమయంలో మంత్రి హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేసారు. వైఎస్సార్టీపీని బీఆర్ఎస్ పార్టీలో విలీనం చేయడానికి వచ్చిన నాయకులు, కార్యకర్తలకు స్వాగతం అంటూ ఆహ్వానించారు. తండ్రి సమానులైన కేసీఆర్‌ను రాజకీయం కోసం నానా మాటలు తిట్టి ఈరోజు రాజకీయాల కోసం పార్టీని గాలికి వదిలేసిన నాయకురాలు షర్మిల అంటూ విరుచుకుపడ్డారు. మంత్రి హరీశ్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ తెలంగాణలో పార్టీ పెట్టినప్పుడు తెలంగాణ వాళ్లు పార్టీ పెట్టగలుగుతారా, పార్టీ నడపగలుగుతారా అని అవహేళన చేశారు.

అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని 14 సంవత్సరాలు పార్టీని నిలబెట్టి, రాష్ట్ర సాధన కోసం చావు అంచుల వరకు వెళ్లి రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు ఒకే ఒక్కడు కేసీఆర్. సమైక్య నాయకులు పార్టీ పెట్టడమంటే పాన్ డబ్బా పెట్టడం కాదు అని అవహేళన చేశారు. కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణ వస్తే చీకటిమయం అవుతుందని అన్నారు. తెలంగాణ పథకాలను దేశమే ఆదర్శంగా తీసుకుని అమలు చేసేలా చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ . తండ్రి సమానులైన కేసీఆర్‌ను రాజకీయం కోసం నానా మాటలు తిట్టి ఈరోజు రాజకీయాల కోసం పార్టీని గాలికి వదిలేసిన నాయకురాలు షర్మిల." అంటూ మంత్రి హరీశ్ రావు విరుచుకుపడ్డారు. పెద్ద మొత్తంలో క్యాడర్ బీఆర్ఎస్‌లో చేరడంతో వైఎస్సార్టీపీ గులాబీ పార్టీలో విలీనం అయిందని వార్తలు వస్తున్నాయి. అయితే, దీనిపై వైఎస్సార్టీపీ చీఫ్ వైఎష్ షర్మిల స్పందించాల్సి ఉన్నది. నిజానికి ఎన్నికలకు ముందు వరకు వైఎస్సార్టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసే ప్రయత్నాలు జరిగాయి.

# నాకు కత్రినా కైఫ్‌కు ఈ దీపావళి ఎంతో ప్రత్యేకం

### సల్మాన్ ఖాన్

బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్, కత్రినా కైఫ్ జంటగా పలు చిత్రాల్లో నటించి, ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పై మోస్ట్ సక్సెస్‌ఫుల్ జోడీగా పేరుని సంపాదించుకున్నారు. అయితే వీరిద్దరూ కలిసి నటించిన సినిమా ఏదీ కూడా దీపావళికి ఇప్పటి వరకు రిలీజ్ కాలేదు. తొలిసారి ఈ జోడీ నటించిన 'టైగర్ 3' దీపావళికి సందడి చేయనుంది. దీంతో ఈ సినిమాపై మరింత ఆసక్తి నెలకొంది. దీపావళికి ఈ సినిమా విడుదల కాబోతోన్న నేపథ్యాన్ని పురస్కరించుకుని సల్మాన్ ఖాన్ మాట్లాడుతూ.. దీపావళి పండుగకి సినిమా రిలీజ్ కావటం అనేది ఎంతో ప్రత్యేకమైనది. ఎందుకంటే ఆరోజుల్లో విడుదలయ్యే చిత్రాలను ప్రేక్షకుల ఆస్వాదించటానికి ఎక్కువగా ఇష్టపడతారు. అలా దీపావళి రోజున విడుదలైన నా చిత్రాలు తీపి గుర్తులుగా మిగిలిపోయాయి. అయితే నాకు, కత్రినాకు ఈ దీపావళి పండుగ మరెంతో ప్రత్యేకం. ఎందుకంటే ఇప్పటి వరకు మేం కలిసి నటించిన ఏ సినిమా కూడా దీపావళికి రిలీజ్ కాలేదు. తొలిసారి 'టైగర్ 3' రిలీజ్ కానుంది. కాబట్టి మేం ఎంతో ఆనందంతో, ఆసక్తికరంగానూ ఎదురు చూస్తున్నాం. దీపావళి అంటే వ్యక్తులే కాదు, కుటుంబాలు కూడా ఒక చోటికి చేరుతాయి. నాకు కావాల్సిన వారితో దీపావళి పండుగను సెలబ్రేట్ చేసుకోవటానికి నేను ఇష్టపడతాను. అలాగే నా కుటుంబ సభ్యులందరితో కలిసి 'టైగర్ 3' సినిమాను చూస్తాను. అందరూ ఈ సినిమాను బిగ్ స్క్రీన్‌పై చూసి అద్భుతమైన ఎక్స్‌పీరియెన్స్‌ని పొందుతారని భావిస్తున్నానని అన్నారు.



## నిఖిల్ త్వరలో తండ్రి కాబోతున్నాడు





టాలీవుడ్ హీరో నిఖిల్ సిద్ధార్థ అభిమానులకు గుడ్ న్యూస్. నిఖిల్ త్వరలో తండ్రి కాబోతున్నాడు. నిఖిల్ భార్య గర్భవతి అంటూ సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇటీవల ఓ వేడుకలో పాల్గొన్న నిఖిల్ భార్య డాక్టర్ పల్లవి బేబీ బంప్‌తో కనిపించిన్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే పల్లవి గర్భవతి అంటూ వార్తలు వస్తున్నాయి. అయితే ఈ విషయంపై నిఖిల్ మాత్రం ఇంకా ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఇక 2020లో డాక్టర్ పల్లవిని నిఖిల్ ప్రేమ వివాహం చేసుకున్నాడు. 2020 కోవిడ్ టైంలో వీరి పెళ్లి కాగా.. కరోనా నిబంధనలను పాటిస్తూ పెళ్లి చేసుకున్నారు. నిఖిల్ ప్రస్తుతం 'కార్తికేయ 2' సినిమా ఇచ్చిన జోష్‌తో మరో పాన్ ఇండియా చిత్రం స్వయంభు చేస్తున్నాడు. ఈ సినిమాకు భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తుండగా.. మలయాళ భామ సంయుక్తామీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇక హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో రానున్న ఈ సినిమాలో నిఖిల్? ఓ యోధుడి? పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదల చేసిన ఫస్ట్ లుక్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## సలార్, క్రేజీఎఫ్‌కు లింకు

ట్రైలర్ టైంకి.. కేజీఎఫ్-2 క్లైమాక్స్‌కి ఓ సంబంధం ఉందని సోషల్ మీడియాలో చక్కర్లు 'సలార్' పై రోజురోజుకి అంచనాలు పెరిగిపోతున్నాయి. డిసెంబర్ 22 కోసం ఎదురుచూస్తున్న అభిమానుల అంచనాలని మరింతగా పెంచేస్తూ.. ఈ చిత్రంపై ఇప్పుడు ఓ బిగ్గెస్ట్ రూమర్ వినిపిస్తుంది. సలార్, క్రేజీఎఫ్‌కి లింక్ వుందని ఇప్పటికే కథనాలు వచ్చాయి. టీజర్ లో కూడా కొన్ని పోలికలు కనిపించాయి. దర్శకుడు ప్రశాంత్ నీల్ కేజీఎఫ్ యూనివర్స్ తో ముడిపెడుతూ సలార్ కథని రాసుకున్నారని వినిపించింది. అయితే ఈ రూమర్స్‌ను నిజం చేస్తూ.. ఇక సాలిడ్ న్యూస్ బయటకు వచ్చింది. దీపావళి కానుకగా ఈ సినిమా ట్రైలర్ అప్‌డేట్‌ను మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. సలార్ ట్రైలర్‌ను డిసెంబర్ 01 రాత్రి 7 గంటల 19 నిమిషాలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. అయితే ఈ ట్రైలర్ టైంకి.. కేజీఎఫ్-2 క్లైమాక్స్‌కి ఓ సంబంధం ఉందని సోషల్ మీడియాలో ఒక విషయం వైరల్‌గా మారింది. కేజీఎఫ్ 2 క్లైమాక్స్‌లో రాఖీబాయ్ తన వద్ద ఉన్న బంగారంతో సముద్రంలో ఓ పెద్ద షిప్‌పై వెళ్తుంటాడు. కాగా ఆ షిప్ స్టీరింగ్ ఏరియాలో వివిధ టైమ్‌లైన్స్‌కు సంబంధించిన నాలుగు గడియారాలు అంటాయి. అందులో ఒక గడియారంలో టైమ్ సరిగ్గా 7:19 నిమిషాలని ఉంటుంది. అయితే సలార్ ట్రైలర్ టైం కూడా 7 గంటల 19 నిమిషాలకు విడుదల మేకర్స్ చేప్పడంతో సలార్‌కు, రాఖీ భాయ్‌కి మధ్య ఖచ్చితంగా ఏదో సంబంధం ఉందని ప్రభాస్ ఫ్యాన్స్ చర్చించుకుంటున్నారు. కాగా దీనిపై క్లారిటీ రావాలంటే సలార్ మూవీ వచ్చేవరకు వెయిట్ చేయాల్సిందే.

## విజయ్ దేవరకొండ ఇంట్లో దీపావళి వేడుకలో రష్మిక మందన్న

చిత్రసీమలో కొన్ని కాంబినేషన్స్‌కు పునరావృత దోషం ఉండదు. ఎన్నిసార్లు చూసినా చూడముచ్చటగా అనిపిస్తాయి. అలాంటి వారిలో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జోడీ ఒకటి. 'గీత గోవిందం' సినిమాలో తొలిసారి వీరిద్దరూ కలిసి నటించారు. ఈ సినిమాతో ఈ పెయిర్ ఈ జంట ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఇక ఈ సినిమా ఇచ్చిన ఎఫెక్ట్‌తో వీరిద్దరూ మళ్లీ కలిసి డియర్ కామ్రేడ్ సినిమా చేశారు. అయితే ఈ సినిమా కమర్షియల్‌గా సక్సెస్ కాలేకపోయినా.. వీళ్ల కెమెస్ట్రీకి మంచి మార్కులే పడ్డాయి. అయితే అన్‌స్క్రీన్‌లో ఎంత సరదాగా ఉంటారో ఆఫ్ స్క్రీన్‌లోనూ వీళ్లు చాలా సరదాగా జోకులు వేసుకుంటూ ఉంటారు. అయితే గతకొంత కాలంగా వీళ్లిద్దరూ ప్రేమలో ఉన్నారని, త్వరలో పెళ్ళి కూడా చేసుకుంటారని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దీనికి తోడు వీరిద్దరూ కలిసి ఒకే లోకేషన్‌లో దిగిన ఫోటోలను వేర్వేరుగా ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ ఆ వార్తలకు మరింత బలం చేకూర్చుతున్నారు. అయితే రీసెంట్‌గా ఈ వార్తలలో ఎలాంటి నిజాలు లేవన్నట్లు రష్మిక ప్రకటించారు. ఇదిలా ఉంటే.. తాజాగా విజయ్ దేవరకొండ తన ఇంట్లో దీపావళి వేడుకలు జరుపుకోగా.. ఈ వేడుకలకు రష్మిక వచ్చినట్లు తెలుస్తుంది. ఎందుకంటే.. విజయ్ ఫ్యామిలీ ఉన్న ఇంటి లోకేషన్‌కు.. రష్మిక ఉన్న లోకేషన్ మ్యాచ్ అవుతుంది.

## నెదర్లాండ్స్ క్రికెటర్‌కు కోహ్లీ గిఫ్ట్

వరల్డ్ కప్ 2023లో భాగంగా నిన్న బెంగళూరు వేదికగా టీమిండియా-నెదర్లాండ్స్ మధ్య చివరి లీగ్ మ్యాచ్ జరిగింది. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో భారత్ 160 పరుగుల తేడాతో గెలిచింది. భారత్ బ్యాటర్లు శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్ సెంచరీలతో చెలరేగారు. అంతేకాకుండా ఈ మ్యాచ్?లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ బౌలింగ్ వేసి ప్రేక్షకుల కోరిక తీర్చారు. అంతేకాకుండా.. ఈ మ్యాచ్ లో విరాట్ కోహ్లీ హాఫ్ సెంచరీతో అదరగొట్టగా, బౌలింగ్ లో కూడా ఔరా అనిపించాడు. తాను వేసిన రెండో ఓవర్ లో ఓ వికెట్ తీశాడు. అటు రోహిత్ శర్మ కూడా బౌలింగ్ చేసి ఓ వికెట్ పడగొట్టాడు. అయితే ఈ మ్యాచ్ అనంతరం.. మైదానంలో ఆసక్తికర దృశ్యం కనిపించింది. నెదర్లాండ్స్ క్రికెటర్ రైలోఫ్ వాన్?డెర్?మెర్వ్?కు కోహ్లీ ఓ గిఫ్ట్ ఇచ్చాడు. తన సంతకంతో కూడిన జెర్సీని వాన్ డెర్ మెర్వ్ కు అందించాడు. కోహ్లీ జెర్సీని గిఫ్ట్ గా అందుకున్న ఈ లెఫ్టార్మ్ స్పిన్నర్ ఎంతో గొప్పగా ఫీలయ్యాడు. అంతేకాకుండా.. కోహ్లీకి కృతజ్ఞతలు తెలియజేశాడు. వాన్?డెర్?మెర్వ్ గతంలో సౌతాఫ్రికా తరఫున అంతర్జాతీయ క్రికెట్ ఆడగా.. ఆ జట్టులో అవకాశాలు రావడంతో నెదర్లాండ్స్ తరఫున ఆడుతున్నాడు. ఇదిలా ఉంటే.. ఈనెల 15న తొలి సెమీ ఫైనల్ మ్యాచ్ జరుగనుంది. ఆ మ్యాచ్ లో భారత్-న్యూజిలాండ్ తలపడను న్నాయి. 16న సౌతాఫ్రికా-ఆస్ట్రేలియా జట్లు పోటీపడనున్నాయి. ఇక ఫైనల్ లో ఏ జట్టు తలపడుతుందో చూడాలంటే.. 19వ తేదీవరకు వేచిచూడాల్సిందే.

## చైనా యాప్ టిక్‌టాక్‌కు మరో షాక్

### నేపాల్ లో టిక్ టాక్‌ను నిషేధిస్తున్నట్టు ప్రకటన

**నేపాల్,నవంబర్13:** చైనా యాప్ టిక్‌టాక్‌కు మరో షాక్ తగిలింది. టిక్ టాక్‌ను తమ దేశంలో నిషేధిస్తున్నట్టు తాజాగా మన పొరుగు దేశం నేపాల్ ప్రకటించింది. ఈ మేరకు నేపాల్ కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నట్టుగా ప్రభుత్వ అధికార ప్రతినిధి, ఐటీ, కమ్యూనికేషన్ మంత్రి రేఖా శర్మ సోమవారం తెలిపారు. అయితే ఈ నిర్ణయం ఎప్పటి నుంచి అమలులోకి వస్తుందనే దాని మీద ఇంకా స్పష్టత లేదని ఆమె పేర్కొన్నారు. అయితే సాంకేతిక సన్నాహాలు పూర్తయిన తర్వాతే ఈ నిర్ణయం అమల్లోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ యాప్ వల్ల సమాజంపై ప్రతికూల ప్రభావం పడుతోందన్న కారణంతోనే నేపాల్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. భద్రతా కారణాల దృష్ట్యా భారత్ సహా చాలా దేశాలు టిక్‌టాక్‌ను నిషేధించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ జాబితాలో నేపాల్ చేరడం గమనార్హం. ఎందుకంటే నేపాల్, చైనాల మధ్య వ్యూహాత్మక సాన్నిహిత్యం పెరుగుతున్న తరుణంలో నేపాల్ ఈ నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశమైంది. భావప్రకటనా స్వేచ్ఛ ప్రాథమిక హక్కు అయినప్పటికీ, సమాజంలోని పెద్ద వర్గంలో ద్వేషపూరిత ప్రసంగాల ధోరణిని టిక్‌టాక్ ప్రోత్సహిస్తోందని నేడు జరిగిన కేబినెట్ మీటింగ్‌లో నేపాల్ ప్రభుత్వం విమర్శించింది. నేపాల్ పోలీస్ సైబర్ బ్యూరో, హోం మంత్రిత్వ శాఖ, టిక్‌టాక్ ప్రతినిధులు గత వారం ప్రారంభంలో ఈ అంశంపై చర్చించారు.

prajamantalau daily pages (14-11)f_times of varha main (13-2).qxd 11/14/2023 1:07 AM Page 7



## ఐసీసీ 'హాల్ ఆఫ్ ఫేమ్'లో టీమిండియా ప్లేయర్‌కు చోటు

భారత మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్, శ్రీలంక 1996 ప్రపంచకప్ విజేత హీరో అరవింద డి సిల్వా, భారత మహిళా మాజీ కెప్టెన్ డయానా ఎడుల్జీలను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ %×జజ% హాల్ ఆఫ్ ఫేమ్‌లో చేర్చింది. ప్రస్తుతం ఉన్న హాల్ ఆఫ్ ఫేమర్స్, మీడియా ప్రతినిధులు, %ఖీ×జూ%, సీనియర్ %×జజ% ఎగ్జిక్యూటివ్‌ల మధ్య జరిగిన ఓటింగ్ ప్రక్రియ తర్వాత ఈ ముగ్గురూ %×జజ% హాల్ ఆఫ్ ఫేమ్‌లోకి ప్రవేశించినట్లు %×జజ% ఒక ప్రకటనలో తెలిపింది. తన దూకుడు బ్యాటింగ్ కారణంగా ప్రపంచ క్రికెట్ దిగ్గజ బౌలర్లకు చెమటలు పట్టించిన వీరేంద్ర సెహ్వాగ్.. భారత్ తరపున 104 టెస్టులు, 251 వన్డేలు, 19 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. టెస్టుల్లో 49.34 సగటుతో 8,586 పరుగులు చేసిన వీరూ.. బౌలింగ్‌లోనూ 40 వికెట్లు పడగొట్టాడు. టెస్టుల్లో 23 సెంచరీలు కూడా చేశాడు. వన్డే ఫార్మాట్‌లో అద్భుత ప్రదర్శన చేసిన సెహ్వాగ్ 1 డబుల్ సెంచరీ, 15 సెంచరీలు, 38 అర్ధసెంచరీలతో 8,273 పరుగులు చేశాడు. 2011లో ఇండోర్‌లో వెస్టిండీస్‌పై 219 పరుగులు చేయడం సెహ్వాగ్ అత్యుత్తమ ప్రదర్శనగా నిలిచింది. అలాగే, 2011లో భారత్‌కు రెండో వన్డే ప్రపంచకప్ టైటిల్‌ను అందించిన సెహ్వాగ్, మొత్తం ప్రపంచకప్‌లో 380 పరుగులతో అత్యధిక పరుగులు చేసిన లిస్టులో 7వ స్థానంలో నిలిచాడు. నన్ను ఈ జాబితాలో చేర్చినందుకు ఐసీసీకి, అంపైర్లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అంటూ ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చేర్చిన తర్వాత సెహ్వాగ్ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ట్వీట్ చేశాడు. నేను చాలా ఇష్టపడే క్రికెట్‌లో నా జీవితంలో ఎక్కువ భాగం గడిపినందుకు చాలా కృతజ్ఞుడను. నా కోసం నిస్వార్థంగా ప్రార్థించిన నా కుటుంబం, స్నేహితులు, లెక్కలేనన్ని మందికి నేను ధన్యవాదాలు చెప్పాలనుకుంటున్నాను అంటూ అందులో రాసుకొచ్చాడు. కాగా, 17 ఏళ్ల పాటు అంతర్జాతీయ క్రికెట్ ఆడిన ఎడుల్జీ ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లోకి ప్రవేశించిన తొలి భారతీయ మహిళా క్రికెటర్‌గా గుర్తింపు పొందింది. ఎడుల్జీ తన మూడు దశాబ్దాల కెరీర్‌లో భారత్ తరపున 54 మ్యాచ్‌లు ఆడింది. అలాగే సాంప్రదాయ లెఫ్టార్మ్ స్పిన్నర్‌గా పేరు తెచ్చుకున్న ఎడుల్జీ భారత్ తరపున 100కి పైగా వికెట్లు పడగొట్టింది. వృత్తిపరమైన జీవితానికి వీడ్కోలు పలికిన తర్వాత కూడా భారత మహిళా జట్టుకు మెంటార్‌గా సేవలందించారు.ఈ సన్మానం పట్ల సంతోషం వ్యక్తం చేసిన ఎడుల్జీ, 'భారత మహిళా క్రికెట్‌కు ఇది 'గర్వనీయమైన క్షణం' అంటూ చెప్పుకొచ్చారు. తన కెరీర్‌కు మద్దతుగా నిలిచిన బీసీసీఐ, కుటుంబ సభ్యులు, స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. వీరిద్దరితో పాటు, శ్రీలంక వెటరన్ బ్యాట్స్‌మెన్ అరవింద డి సిల్వా కూడా ఈ గౌరవంతో సత్కరించారు. ఇప్పుడు ముత్తయ్య మురళీధరన్, కుమార్ సంగక్కర, మహేల జయవర్ధనే తర్వాత హాల్ ఆఫ్ ఫేమ్‌లోకి ప్రవేశించిన నాల్గవ శ్రీలంక ఆటగాడిగా నిలిచాడు. 1996 ప్రపంచకప్ ఫైనల్‌లో డిసిల్వా చేసిన సెంచరీ శ్రీలంక ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించడంలో కీలకపాత్ర పోషించింది. డిసిల్వా లంక తరపున 93 టెస్టుల్లో 29 వికెట్లు పడగొట్టాడు. 42.97 సగటుతో 6,361 పరుగులు చేశాడు. అతను 308 %బాణ×%ల్లో 34.90 సగటుతో 9,284 పరుగులు, 106 వికెట్లు కూడా పడగొట్టాడు.

## వాంఖడేలో ఒక్క సెమీ ఫైనల్ మ్యాచ్ గెలవని భారత్



బెంగుళూరులో నెదర్లాండ్స్ జట్టును ఓడించడం ద్వారా టీమిండియా లీగ్ రౌండ్‌కు విజయవంతంగా వీడ్కోలు పలికింది. ఈ రౌండ్ ముగియడంతో సెమీఫైనల్‌లోకి ప్రవేశించే 4 జట్ల లెక్కలు కూడా తేలిపోయాయి. భారత్‌తో పాటు దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లు సెమీఫైనల్‌కు చేరుకున్నాయి. టోర్నీ నిబంధనల ప్రకారం.. లీగ్ మ్యాచ్‌లు పూర్తయిన తర్వాత పాయింట్ల జాబితాలో మొదటి స్థానంలో ఉన్న భారత జట్టు.. నాలుగో ర్యాంకర్ న్యూజిలాండ్ తో తలపడనుంది. ఈ మ్యాచ్ నవంబర్ 15న ముంబైలోని వాంఖడే స్టేడియం లో జరగనుంది. రెండో సెమీ ఫైనల్ నవంబర్ 15న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మధ్య జరగనుంది. కానీ ఈ ప్రపంచకప్ లో అజేయంగా కొనసాగుతున్న టీమ్ ఇండియాకు వాంఖడే స్టేడియం రికార్డులు కాస్త ఇబ్బందిగా మారాయి. వాంఖడే వేదికగా ఇప్పటివరకు జరిగిన ఒక్క సెమీఫైనల్ మ్యాచ్‌లోనూ టీమిండియా గెలవకపోవడమే అందుకు కారణం. 1983లో వెస్టిండీస్‌ను ఓడించి టీమిండియా తొలిసారి వన్డే ప్రపంచకప్‌ను గెలుచుకుంది. నాలుగేళ్ల తర్వాత జరిగిన ప్రపంచకప్‌లో భారత్ మరోసారి టైటిల్‌కు పోటీగా టోర్నీలోకి అడుగుపెట్టింది. అయితే భారత జట్టు ప్రయాణం సెమీ ఫైనల్‌లోనే ముగిసింది. వాంఖడే వేదికగా జరిగిన ఈ సెమీ ఫైనల్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ 35 పరుగుల తేడాతో భారత్‌ను ఓడించి ఫైనల్ టిక్కెట్‌ను దక్కించుకుంది. రెండు సంవత్సరాల తరువాత, నెహ్రూ కప్ సెమీ-ఫైనల్ అదే వాంఖడేలో భారతదేశం వర్సెస్ వెస్టిండీస్ మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌లోనూ వెస్టిండీస్ 8 వికెట్ల తేడాతో టీమిండియాపై విజయం సాధించింది. ఆ తర్వాత 2016లో జరిగిన టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్‌లో వెస్టిండీస్ మళ్లీ భారత్‌ను ఓడించింది. న్యూజిలాండ్‌తో సెమీఫైనల్‌లో భారత్ సాధించిన రికార్డును పరిశీలిస్తే.. 1985లో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో తొలిసారిగా న్యూజిలాండ్‌తో జరిగిన సెమీస్‌లో భారత్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆ తర్వాత 2019 ప్రపంచకప్ సెమీఫైనల్‌లో ఇరు జట్లు తలపడ్డాయి. అయితే ఆ మ్యాచ్‌లో భారత్ 18 పరుగుల తేడాతో ఓడి ప్రపంచకప్ నుంచి నిష్క్రమించింది. వాంఖడేలో భారత్ సెమీస్ ఓటమి కథ ఇలా ఉంటే.. ఈ మైదానంలో భారత్ ప్రపంచ ఛాంపియన్‌గా మారింది. 2011 ప్రపంచకప్‌లో శ్రీలంకను ఓడించిన భారత్ 28 ఏళ్ల తర్వాత ప్రపంచకప్‌ను గెలుచుకుంది. కానీ, గణాంకాలను పరిశీలిస్తే.. ఇప్పటి వరకు వాంఖడే స్టేడియంలో జరిగిన ఏ సెమీ ఫైనల్ మ్యాచ్‌లోనూ భారత్ గెలవకపోవడం అభిమానుల్లో టెన్షన్ పెంచుతోంది.

## వరుసగా మ్యాచ్‌లు గెలిచినప్పుడు అంతా బాగుంటుంది



వన్డే ప్రపంచకప్ 2023లో వరుసగా తొమ్మిది విజయాలు సాధించిన భారత్.. సునాయాసంగా సెమీస్‌కు దూసుకుపోయింది. నవంబర్ 15న ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగే తొలి సెమీఫైనల్‌లో న్యూజిలాండ్ తో టీమిండియా తలపడనుంది. ఈ మ్యాచ్‌లో భారత్ ఫేవరేట్ అయినా.. 2019 ప్రపంచకప్ సెమీస్‌లో కివీస్ చేతిలోనే భారత్ ఓటమి కాస్త ఆందోళనకు గురిచేస్తోంది. అయితే అద్భుత ఫామ్ కనబర్చుతున్న టీమిండియా.. ఈసారి ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తోంది. సెమీస్ మ్యాచ్ నేపథ్యంలో టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. నెదర్లాండ్స్‌తో చివరి మ్యాచ్ అనంతరం మీడియాతో మాట్లాడిన రాహుల్ ద్రవిడ్.. సెమీస్‌లో తీవ్ర ఒత్తిడి ఉంటుందని, ఈ విషయాన్ని అంగీకరించడానికి తనకేం ఇబ్బంది లేదన్నాడు. 'న్యూజిలాండ్‌తో జరిగే సెమీస్ మ్యాచ్‌లో తీవ్ర ఒత్తిడి ఉంటుంది. ఈ విషయాన్ని అంగీకరించడానికి నాకేం ఇబ్బంది లేదు. అసలు ఒత్తిడే లేదని చెప్పను. ఎందుకంటే.. క్రికెట్‌లో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదు. చివరి వరకూ ఎవరు విజయం సాధిస్తారని చెప్పలేము. మైదానంలో ప్రణాళికలను అమలు చేస్తే.. మ్యాచ్‌పై పట్టు సాధించొచ్చు. వరుసగా మ్యాచ్‌లు గెలిచినప్పుడు అంతా బాగుంటుంది. ఒక్క ఓటమి ఎదురైతే.. ప్రతి ఒక్కరూ నిందిస్తారు. ఆటలో ఇదంతా సహజమే' అని ది వాల్ చెప్పాడు. 'నెదర్లాండ్స్‌తో మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ సెంచరీలు చేయడం ఆనందంగా ఉంది. ముఖ్యంగా సెమీస్ ముందు అయ్యర్ ఫామ్‌ను అందుకోవడం సంతోషం. నాలుగో స్థానంలో ఆడే సరైన ఆటగాడి కోసం చాలా ఏళ్లుగా ఎదురుచూస్తున్నాం. ఆ అన్వేషణకు చెక్ పడిందనే చెప్పాలి. అయ్యర్ రూపంలో మంచి బ్యాటర్ దొరికాడు. ఈ ప్రపంచకప్‌లో వరుసగా 9 మ్యాచుల్లోనూ విజయం సాధించాం. తొలి మ్యాచ్ నుంచి ఇప్పటివరకు అదే ఉత్సాహంతో ఆడాం. సెమీస్ మ్యాచ్‌లో ఇలాగె ఆడుతాం' అని రాహుల్ ద్రవిడ్ తెలిపాడు.

# సీఏ జట్టుకు కెప్టెన్‌గా కోహ్లీ

## జట్టులో రోహిత్ శర్మకు దక్కని చోటు

ఐసీసీ ప్రపంచకప్ 2023లో లీగ్ దశ ముగిసింది. పాయింట్ల పట్టికలో టాప్-4లో నిలిచిన భారత్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ జట్లు సెమీస్‌కు చేరాయి. ఈ నాలుగు జట్లు నవంబర్ 15, 16 తేదీల్లో సెమీ ఫైనల్స్ ఆడనున్నాయి. ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగే తొలి సెమీఫైనల్‌లో భారత్, న్యూజిలాండ్ జట్లు తలపడనుండగా.. కోల్‌కతలోని ఈడెన్ గార్డెన్స్ మైదానంలో జరిగే రెండో సెమీస్‌లో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్లు ఢీకొంటాయి. ప్రపంచకప్ 2023లో లీగ్ దశ ముగిసిన నేపథ్యంలో క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) తన వరల్డ్ కప్ 2023 టీమ్‌ను ప్రకటించింది. ఇప్పటివరకు జరిగిన మ్యాచ్‌లలో అద్భుతంగా ఆడిన ఆటగాళ్లతో కూడిన 12 మంది జట్టును ప్రకటించింది. అత్యదికంగా భారత్ నుంచి నలుగురు ఆటగాళ్లకు క్రికెట్ ఆస్ట్రేలియా చోటిచ్చింది. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా నుంచి చెరో ముగ్గురిని ఎంచుకుంది. న్యూజిలాండ్ మరియు శ్రీలంక నుంచి ఒక్కొక్కరు ఉన్నారు. సీఏ తన జట్టుకు టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని కెప్టెన్‌గా ఎంచుకుంది. ఓపెనర్లుగా క్వింటన్ డికాక్, డేవిడ్ వార్నర్‌లను క్రికెట్ ఆస్ట్రేలియా ఎంపిక చేసింది. టాప్ ఆర్డర్ బ్యాటింగ్‌లో రచిన్ రవీంద్ర, విరాట్ కోహ్లీని తీసుకున్న సీఏ.. మిడిలార్డర్‌లో ఎయిడెన్ మార్క్‌రమ్‌కు చోటు కల్పించింది. ఆల్‌రౌండర్‌ల జాబితాలో గ్లెన్ మ్యాక్స్‌వెల్, మార్కో జెన్‌సెన్, రవీంద్ర జడేజాలకు చోటిచ్చిన క్రికెట్ ఆస్ట్రేలియా.. స్పెషలిస్ట్ బౌలర్లుగా మహ్మద్ షమీ, ఆడమ్ జంపా, జస్‌ప్రీత్ బుమ్రాలను తీసుకుంది. ఇక 12వ ఆటగాడిగా దిల్షాన్ మదుశంకను ఎంపిక చేసింది. క్రికెట్ ఆస్ట్రేలియా జట్టు:



క్వింటన్ డికాక్ (కీపర్), డేవిడ్ వార్నర్, రచిన్ రవీంద్ర, విరాట్ కోహ్లీ (కెప్టెన్), ఎయిడెన్ మార్క్‌రమ్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మార్కో జెన్‌సెన్, రవీంద్ర జడేజా, మహ్మద్ షమీ, ఆడమ్ జంపా, జస్‌ప్రీత్ బుమ్రా, దిల్షాన్ మదుశంక.

# నెదర్లాండ్స్ పై టీమిండియా ఘన విజయం





టీమిండియా ఈ వరల్డ్ కప్ లో విజయాల పరంపర కొనసాగిస్తుంది. ఇప్పటివరకు ఆడిన లీగ్ మ్యాచ్ ల్లో అన్నింటిలోనూ గెలిచింది. ఈరోజు జరిగిన టోర్నీ చివరి లీగ్ మ్యాచ్ లో నెదర్లాండ్స్‌ను 160 పరుగుల తేడాతో ఓడించింది. ఈ మ్యాచ్ లోనూ భారత్ ఫైనల్ టచ్ ఇచ్చి.. విక్టరీ సాధించింది. ఈ మ్యాచ్ లో హైలెట్ ఏంటంటే.. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ బౌలింగ్ వేసి తలో వికెట్ తీశారు. ఫ్యాన్స్ వీరిద్దరు బౌలింగ్ చేయాలన్న కోరిక మేరకు.. బౌలింగ్ చేశారు. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్.. తొలుత బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 410 పరుగులు చేసింది. శ్రేయాస్ అయ్యర్ 128 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. మరో బ్యాటర్ కేఎల్ రాహుల్ 102 పరుగులు చేశాడు. అంతేకాకుండా.. శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కెప్టెన్ రోహిత్ బ్యాట్‌ల నుంచి హాఫ్ సెంచరీలు నమోదయ్యాయి. 411 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన నెదర్లాండ్స్.. ఆరంభంలోనే సిరాజ్ దెబ్బ తీశాడు. వెస్లీ బరేసీ (04)ను అవుట్ చేశాడు. ఆ తర్వాత మాక్స్ ఓడౌడ్ 30, కోలిన్ అకెర్‌మాన్ 35, అకర్‌మన్ 35, సైబ్రాండ్ ఎంగెల్‌బ్రెచ్ట్ 45, కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ 17, డీలీడ్ 12, తేజ నిడమనూరు 54, వాన్ బీక్ 16, వాన్ డర్ మెర్వ్ 16 పరుగులు చేశారు. ఇక.. భారత్ బౌలింగ్ లో జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా తలో 2 వికెట్లు తీశారు. వీరితో పాటు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ తలా ఒక వికెట్ పడగొట్టారు. భారీ విజయమే కాదు..పలు రికార్డ్‌లకు కూడా వేదికయింది ఈ మ్యాచ్. ఒక ప్రపంచ కప్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టిన భారత స్పిన్నర్‌గా రవీంద్ర జడేజా రికార్డు సృష్టించాడు. అంతకుముందు ఈ రికార్డు 15 వికెట్లు సాధించిన అనిల్ కుంబ్లే, యువరాజ్ సింగ్ పేరిట ఉండేంది. ఇక ఈ మ్యాచ్‌లో 62 బంతుల్లోనే సెంచరీ సాధించిన రాహుల్.. వన్డే వరల్డ్‌కప్ చరిత్రలోనే భారత్ తరఫున అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన ఆటగాడిగా రికార్డుల్లోకెక్కాడు. రాహుల్‌కు ముందు ఈ రికార్డు రోహిత్ శర్మ పేరిట ఉండేది. ఓపెనర్ రోహిత్ శర్మ దగ్గర నుంచి ఐదో బ్యాటర్ కేఎల్ రాహుల్ దాకా.. ప్రతిఒక్కరూ 50కి పైగా వ్యక్తిగత పరుగులు చేశారు. టీమిండియాలోని టాప్-5 బ్యాటర్లు 50కి పైగా స్కోర్‌లు చేయడం చరిత్రలో ఇదే మొదటిసారి. ఈ విషయంలోనే భారత ఆల్‌టైం రికార్డ్‌ని తన పేరిట లిఖించుకుంది. దీంతోపాటు వరల్డ్‌కప్‌లో టీమిండియాకు ఇది సెకండ్ హయ్యస్ట్ స్కోరు. 2007లో బెర్ముడాపై 413 పరుగుల స్కోర్ సాధించింది టీమిండియా. ఇదే మ్యాచ్‌లో టీమిండియా సారథి రోహిత్‌శర్మ.. అంతర్జాతీయ క్రికెట్‌లో 14 వేల పరుగులు పూర్తి చేసిన భారత బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక సిక్సులు కొట్టిన బ్యాటర్‌గానూ రోహిత్ రికార్డు సృష్టించాడు. అటు కోహ్లీ కూడా ఈ వన్డే వరల్డ్ కప్ లీగ్ స్టేజిలో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఈ మ్యాచ్‌లో మరో విశేషం ఏటంటే..టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఈ మ్యాచ్‌లో తొమ్మిది మంది బౌలర్లు ఉపయోగించాడు. భారత జట్టులో వికెట్ కీపర్ కేఎల్ రాహుల్, బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ మినహా అందరూ బౌలింగ్ చేశారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు బౌలింగ్ వేయడమే కాదు.. చెరో వికెట్ కూడా తీసుకున్నారు.మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చడంతో.. శ్రేయస్ అయ్యర్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డ్‌ని గెలుపొందాడు. ఈ నెల 15న ముంబయిలోని వాంఖడే వేదికగా టీమిండియా సెమీస్‌లో న్యూజిలాండ్ తో తలపడనుంది. గత వరల్డ్ కప్ లో టీమిండియా సెమీస్ లోనే ఓడింది. అప్పుడు కూడా న్యూజిలాండే ప్రత్యర్థి. ఈ నేపథ్యంలో ప్రతీకారం తీర్చుకునే చాన్స్ టీమిండియా ముందు నిలిచింది.

## మొహ్మద్ సిరాజ్‌కు గాయం

వన్డే ప్రపంచకప్ 2023లో వరుస విజయాలతో దూసుకెళుతున్న టీమిండియాకు కీలక సెమీఫైనల్‌కు ముందు భారీ షాక్ తగిలింది. స్టార్ పేసర్ మొహ్మద్ సిరాజ్‌కు గాయం అయింది. నెదర్లాండ్స్‌తో ఆదివారం జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో సిరాజ్ గాయపడ్డాడు. క్యాచ్ అందుకోవడానికి ప్రయత్నించగా.. బంతి నేరుగా సిరాజ్ గొంతుపై పడింది. ఇదే ఇప్పుడు భారత అభిమానులను భయాందోళనకు గురిచేస్తోంది. భారత్-న్యూజీలాండ్ సెమీఫైనల్‌లో సిరాజ్ ఆడుతాడా? లేదా? అని చర్చిస్తున్నారు. 15వ ఓవర్‌ను కుల్దీప్ యాదవ్ బౌలింగ్ చేయగా.. మొహ్మద్ సిరాజ్ లాంగ్ ఆన్‌లో ఉన్నాడు. కుల్దీప్ వేసిన నాలుగో బంతిని నెదర్లాండ్స్ ఓపెనర్ మాక్స్ ఓడౌడ్ భారీ షాట్ ఆడాడు. బాగా ఎత్తుగా గాల్లోకి లేచిన బంతిని అందుకోవడానికి సిరాజ్ పరిగెత్తుకుంటూ వచ్చాడు. బంతిని సిరాజ్ సరిగా అంచనా వేయలేకపోయ్యాడు. చేతుల్లోంచి జారిన బంతి నేరుగా వచ్చి అతని గొంతుపై పడింది. దీంతో చాలా ఇబ్బంది పడిన సిరాజ్.. మైదానం వీడాడు. బౌండరీ లైన్ ఆవల చాలాసేపు ఫిజియోతో చికిత్స చేయించుకున్నాడు. ఆ తర్వాత మైదానంలోకి వచ్చి సిరాజ్ బౌలింగ్ చేయడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. మొహ్మద్ సిరాజ్ గాయంపై ఇప్పటివరకు బీసీసీఐ నుంచి ఎటువంటి అధికారిక ధృవీకరణ రాలేదు. ఒకవేళ గాయం తీవ్రమైనది అయితే.. టీమిండియాకు ఇది భారీ దెబ్బ అవుతుంది. బుధవారం (నవంబర్ 15) ముంబైలోని వాంఖడే స్టేడియంలో న్యూజిలాండ్‌తో భారత్ సెమీఫైనల్ ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్ సమయానికల్లా సిరాజ్ పూర్తిగా కోలుకుంటే.. ఏ ఇబ్బంది ఉండదు. ఒకవేళ గాయం తీవ్రత ఎక్కువగా ఉంటే మాత్రం టీమిండియా బౌలింగ్ విభాగానికి పెద్ద ఎదురు దెబ్బ అవుతుంది. మెగా టోర్నీలో జస్ప్రీత్ బుమ్రాతో కలిసి సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేస్తున్న విషయం తెలిసిందే.

## వేదికల్లో విభిన్న పరిస్థితులకు తగ్గట్టుగా ఆడాం

ఐసీసీ వన్డే ప్రపంచకప్ 2023లో భారత్ జైత్రయాత్ర కొనసాగుతోంది. వరుస విజయాలతో సునాయాసంగా సెమీస్‌కు చేరింది. లీగ్ స్టేజ్‌లో ఒక్క ఓటమీ లేకుండానే.. విజయ పరంపర కొనసాగించింది. ముందుగా బ్యాటింగ్ చేసినా లేదా బౌలింగ్ చేసినా ప్రత్యర్థులను చిత్తుచేసింది. ఆదివారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో పసికూన నెదర్లాండ్స్‌పై భారత్ 160 పరుగుల తేడాతో గెలిచింది. మ్యాచ్ అనంతరం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ సెమీస్‌కు చేరుకోవడంపై స్పందించాడు. వన్డే ప్రపంచకప్ 2023లో తాము గేమ్ ప్లాన్ ఏంటనేది కూడా వెల్లడించాడు. 'వన్డే ప్రపంచకప్ 2023 ఆరంభం నుంచి మా గేమ్ ప్లాన్ ఒకటే. ఒక్కో మ్యాచ్‌పైనే దృష్టి పెట్టాం, అందులో విజయం సాధించడానికి ఏం చేయాలనే దానిపైనే ఆలోచించాం. ఇది సుదీర్ఘమైన టోర్నమెంట్ కాబట్టి.. ఫైనల్ గురించి ముందే ఆలోచించలేదు. ముందుగా సెమీస్ లక్ష్యం పెట్టుకున్నాము. సెమీస్ చేరాం కాబట్టి ఇప్పుడు మా టార్గెట్ ఫైనల్. చాలా వేదికల్లో విభిన్న పరిస్థితులకు తగ్గట్టుగా ఆడాం. లీగ్ స్టేజ్‌లో భారత్ 9 మైదానంలలో మ్యాచ్‌లను ఆడింది. అన్నింట్లో విజయం సాధించడం ఆనందంగా ఉంది. అయితే ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవడం సంతోషంగా ఉంది. స్వదేశంలో ఎక్కువగా మ్యాచ్‌లు ఆడటం వల్ల ఇక్కడి పరిస్థితులపై మాకు పూర్తి అవగాహన ఉంది. వరుసగా నాలుగు మ్యాచుల్లో ఛేజింగ్ చేసి విజయాలు అందుకున్నాము. బ్యాటింగ్ చేసినప్పుడు స్కోరు బోర్డుపై మోస్తరు పరుగులు ఉన్నా.. మా బౌలర్లు గెలిపించారు. మా పేసర్లు అత్యుత్తమ ఫామ్‌లో ఉన్నారు' అని రోహిత్ తెలిపాడు. ప్రతి ఒక్కరూ విజయం కోసం బాధ్యత తీసుకోవడం జట్టుకు ఓ మంచి సంకేతం. మైదానంలో, డ్రెస్సింగ్ రూమ్‌లో జట్టు సభ్యుల మధ్య మంచి వాతావరణం ఉండడమే మా విజయాలకు మరో కారణం. ఇదే ఫామ్ టోర్నీ చివరి వరకూ కొనసాగిస్తాం. మాపై చాలా అంచనాలు ఉన్నా.. అన్నింటినీ పక్కనపెట్టి పనిపై మాత్రమే దృష్టి పెట్టాలనుకుంటు న్నాము. మేము చాలా సరదాగా, ఉత్సాహంగా మైదానంలో గేమ్‌ను ఆడాలనుకున్నాము. అందరూ స్వేచ్ఛగా ఆడుతున్నారు. ఐదుగురు బౌలర్లతో బరిలోకి దిగినప్పుడు స్కోరు బోర్డుపై భారీగా పరుగులు ఉంటే.. వారిపై ఒత్తిడి ఉండదు. మాకు ఇపుడు తొమ్మిది మంది బౌలర్లు ఉన్నారు. సీమర్లు, స్పిన్నర్లు అద్భుతంగా రాణిస్తూ ప్రత్యర్థులపై పైచేయి సాధిస్తున్నారు' అని రోహిత్ శర్మ చెప్పాడు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com